
మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను




సంపుటి 10 | సంచిక 48 | కర్నూలు | బుధవారం 12 మార్చి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




## విచారణకు ఏపీ ప్రభుత్వం ఆదేశం

అమరావతి,మార్చి 11(శ్రీచక్ర) వైసీపీ హయాంలో నిర్వహించిన టువంటి ఆడుదాం ఆంధ్రాపై విచారణకు ఏపీ ప్రభు త్వం ఆదేశించింది. ఏసీబీ విచారణకుఏపీసర్కార్ ఆదేశించిన నేపథ్యంలో ప్రస్తుతం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో జరిగిన అవకతవకలు, ఆరోపణలన్నింటిపై కూడా సమగ్ర విచారణ జరుగబోతోంది. ఏపీలో ఎన్నికలకు ముందు యువ ఓటర్లను టార్గెట్ చేస్తూ ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ కార్యక్రమం కింద దాదాపు రూ.119 కోట్లలో 45 రోజుల్లోనే ఖర్చు చేశారు. దీనికి సంబంధించి నిన్న (సోమవారం) శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ప్రశ్నించగా.. దానికి క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమాధానం ఇచ్చారు.కేవలం 45 రోజుల్లో రూ.119 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. కేవలం రూ.119 కోట్లే కాదు అంతకుమించి దీంతో కుంభకోణం జరిగిందిని సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దాదాపు రూ.400 కోట్లకు పైగా కుంభకోణం జరిగిందని, కేవలం రూ.119 కోట్లకు సంబంధించి ఆడుదాం ఆంధ్ర ఖర్చు మాత్రమే కాదు జిల్లా ఫండ్స్ కూడా దీనికి పూర్తి స్థాయిలో ఖర్చు చేశారనే అనుమానాలను వ్యక్తం చేశారు. ఈ స్కామ్‌పై సమగ్రమైన విచారణ జరపించాలని ఎమ్మెల్యేలు గౌతు శిరీష, భూమా అఖిలప్రియ కోరారు. దీనిపై వెంటనే స్పందించిన సర్కార్ ఆడుదాం ఆంధ్రాలో అవకతవకలపై విచారణకు ఆదేశిస్తూ నిర్ణయం తీసుకుంది. ఏసీబీ విచారణ చేసి ఆడుదాం ఆంధ్రాలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకునేలా సిఫారసు చేస్తారని సమాచారం. ఆడుదాం ఆంధ్రాలో అనే కార్యక్రమం పెట్టి భారీ ఎత్తు ఖర్చుల చేశారని, అంతే కాకుండా క్రీడాకారులను అపహాస్యం చేశారని, ఎన్నికలకు ముందు యువతను ప్రలోభపెట్టే విధంగా ఈ క్రీడా సంబరం నిర్వహించారని ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా ముగింపు కార్యక్రమానికి రెండు కోట్లు కేటాయించి.. తర్వాత ఆఖరి నిమిషానికి మరో మూడు కోట్లు పెంచినప్పటికీ కూడా ముఖ్యమంత్రి ఆ కార్యక్రమానికి హాజరుకాలేదని తెలుస్తోంది. ఈ వ్యవహారంలో కేవలం 45 రోజుల్లో విలువైన ప్రజాధనాన్ని పూర్తి స్థాయిలో దుర్వినియోగం చేశారని అనే అనుమానాలను శాసనసభలో సభ్యులు వ్యక్తం చేశారు. దీనిపై పూర్తి స్థాయి విచారణకు మంత్రి కూడా సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. ఆడుదాం ఆంధ్రాలో భారీ ఎత్తున ఖర్చు చేశారని, కిట్ల రూపంలో నాశిరకమైన సరుకులను కొనుగోలు చేసి కమిషన్లు కొల్లగొట్టారనే అనుమానాలు ఉన్నాయి. అప్పట్లో మంత్రిగా పనిచేసిన రోజాపై కూడా అనేక అభియోగాలు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో మొత్తం వ్యవహారంపై పూర్తిస్థాయిలో ఏసీబీ విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఏసీబీ రిపోర్టు వచ్చాక బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.



## పోసానికి బెయిల్ మంజూరు

విజయవాడ, మార్చి 11 : ప్రముఖ నటుడు పోసాని కృష్ణమురళికి బెయిల్ మంజూరు అయింది. మంగళవారం విజయవాడలోని చీఫ్ జ్యూడిషియల్ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. భవానీపురం పోలీస్ స్టేషన్‌లో పోసాని కృష్ణమురళిపై జనసేన నేత బాడిత శంకర్ ఫిర్యాదు చేశారు. ఇటీవల పీటీ వారెంట్‌పై కోర్టులో పోసానిని హాజరుపర్చగా.. న్యాయమూర్తి రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. నేడు పోసానికి బెయిల్ మంజూరు చేసింది.

## కర్ణాటక బస్ ఢీకొని ఐదుగురు దుర్మరణం

### పాండవగల్లు గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్







కర్నూలు, మార్చి 11 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఆదోని మండలం పెద్ద తుంబళం పోలీసు స్టేషన్ పరిధిలోని పాండవగల్లు గ్రామం జాలీమంచి క్రాస్ వద్దమంగళవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంఐదుగురు మృతి చెందారు. సమాచారం అందుకొని జరిగిన సంఘటన స్థలాన్ని చేరుకుని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం పరిశీలించారు. రెండు బైక్ లను కర్ణాటక ఆర్టీసీ కె ఏ ఎఫ్ 0711 నెంబర్ గల బస్సు ఢీ కొన్నది. ఈ ప్రమాద ఘటన స్థలంలో నలుగురు మృతి చెందారు. చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. ఆదోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కు మృత దేహాలను తరలించారు. ప్రమాద కారణాలపై జిల్లా ఎస్పీ ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవలసిన చర్యలపై పోలీసు అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలు పాటించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో సురక్షితంగా , క్షేమంగా గమ్యాలను చేరుకోవాలని తెలిపారు. జరిగిన విషయం. ఐదుగురు రెండు వేర్వేరు ద్విచక్ర వాహనాలపై వెళు న్నారు. పాండవగల్లు గ్రామం వద్ద రెండు బైక్ లను కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఘటనాస్థలిలో నలుగురు, చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. ఒక బైక్ పై కుప్పగల్ నుంచి ఆదోని వస్తున్న దంపతులు ఈరన్న ( 25), ఆదిలక్ష్మి. (20), మరో బైక్ పై వెళుతున్న కర్ణాటక రాష్ట్రం మాన్వికి చెందిన ముగ్గురు వ్యక్తులు దంపతులు హేమాద్రి (40) నాగరత్న(35), కుమారుడు దేవరాజు(22). జిల్లా ఎస్పీతో పాటు ప్రమాద సంఘటన స్థల పరిశీలనలో ఆదోని డిఎస్పీ హేమలత, ఆదోని రూరల్ సిఐ నల్లప్ప, పెద్ద తుంబళం ఎస్సై మహేష్ కుమార్ ఉన్నారు.

## మారిషస్ అధ్యక్షుడికి గంగాజలాన్ని అందజేసిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ:మార్చి11 (విచక్షణ ప్రతినిధి ) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మారిషస్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. తన పర్యటనలో భాగంగా మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకూల్ తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గోకూల్‌కు అపురూప కానుక ఇచ్చారు. మహాకుంభమేళా నుంచి తీసుకెళ్లిన పవిత్ర గంగాజలాన్ని బహుమతిగా అందజేశారు. గంగాజలంతోపాటు ఇతర బహుమతులు కూడా ఇచ్చారు. అంతకుముందు మారిషస్ ప్రధాని డాక్టర్ నవీన్‌చంద్ర రామ్‌గూలమ్‌తో మోదీ భేటీ అయ్యారు.కాగా, రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇవాళ ప్రధాని మోదీ మారిషస్ చేరుకున్న విషయం తెలిసిందే. రేపు జరిగే మారిషస్ 57వ జాతీయ దినోత్సవానికి ప్రధాని గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో కవాతు ఏర్పాటు చేస్తున్నారు. దాంట్లో భారతీయ సైనిక దళాలు పాల్గొం టున్నాయి. భారతీయ నౌకాదళ యుద్ధ విమానంతో పాటు వైమానిక దళానికి చెందిన ఆకాశ గంగా స్కై డైవింగ్ బృందం పాల్గొ న నుంది. హిందూ మహాసము ద్రంలో ఉన్న మారిషస్‌తో భారత్ కు గాఢమైన బంధం ఉన్నది. ఆఫ్రికా ఖండానికి వెళ్లేందుకు మారిషస్‌ను గేట్‌వేగా భావిస్తారు. హిస్టరీ, జియోగ్రఫీ, కల్చర్ ద్వారా రెండు దేశాలు కనెక్ట్ అయి నట్లు మోదీ తెలిపారు. భారతీయ నేవీ, మారిషస్ అధికారుల మధ్య టెక్నికల్ అగ్రిమెంట్ జరగనున్న ది. వాణిజ్యం, సీమాంతర ఆర్థిక నేరాలు, చిన్న..మధ్య తరహా పరిశ్రమ ల అభివృద్ధి వంటి అంశాలపై రెండు దేశాలు ఒప్పందం కుదుర్చుకోనున్నాయి.

## రాజ్యసభలో క్షమాపణలు చెప్పిన మల్లిఖార్జున్ ఖర్గే




న్యూఢిల్లీ: మార్చి11 (విచక్షణ ప్రతినిధి ))రాజ్యసభలో ఇవాళ కాంగ్రెస్ ఎంపీ మల్లిఖార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దీంతో ఆయన డిప్యూటీ చైర్మెన్ హరివంశ్‌కు క్షమాపణలు చెప్పారు. జాతీయ ఎడ్యుకేషన్ పాలసీపై చర్చ చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఎక్కడ ఉన్నారని ఖర్గే అన్నారు. ఆ సమయంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వా న్ని తోసి వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. తోకేంగే అంటూ హిందీ పదాన్ని వాడా రు. దీని పట్ల బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. చైర్‌ను చూస్తూ ఖర్గే చేసిన వ్యాఖ్యలు అప్రజాస్వామికంగా ఉన్నాయని బీజేపీ ఆరోపించింది. ఖర్గే క్షమా పణలు చెప్పాలని బీజేపీ నేత జేపీ నడ్డా డిమాండ్ చేశారు.తాను చేసిన వ్యాఖ్యల పట్ల క్షమాపణలు చెబుతున్నట్లు ఖర్గే తెలిపారు. ఖర్గే వ్యాఖ్యలను కూడా రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు చెప్పారు. కేవలం ప్రభుత్వాన్ని టార్గెట్ చేయాలన్న ఉద్దేశంతో తాను అలా మాట్లాడానని, చైర్‌ను ఉద్దేశించి ఏ వ్యాఖ్యలు చేయలేదన్నారు. త్రిభాషా విధానాన్ని తమిళనాడు సర్కారు అమలు చేయడం లేదని ఎన్ఈపీపై మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే ఆ సమయంలో ఆయన తమిళనాడు సర్కారును తీవ్రంగా తప్పుపట్టారు. విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తూ.. అనాగరికంగా డీఎంకే ఎంపీలు వ్యవహరిస్తున్నట్లు మంత్రి ఆరోపించారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ.. డీఎంకే ఎంపీలు ధర్నా చేపట్టాయి. మంత్రి రాజీనామా కోరుతూ డీఎంకే ఎంపీలు ఆందోళన చేపట్టారు.

## సోము వీర్రాజు కు ఎమ్మెల్సీ ఎంపికపై కాజులూరు బిజేపి శ్రేణులు హర్షం

కాజులూరు, మార్చి 11 (శ్రీచక్ర)భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత,జాతీయ కార్యవర్గ సభ్యులు, పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు ని ఎన్డీఏ కూటమి తరుపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక కావడం పట్ల కాజులూరు బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేసారు. ఈసందర్భంగా కాజులూరు బిజెపి మాజీ మండల అధ్యక్షులు సలాది వీరబాబు మాట్లాడుతూ సోము వీర్రాజు సుమారు 5 దశాబ్దాల పాటు జనసంఘ్ నుండి నేటి వరకు ఆయన పార్టీకి చేసిన సేవలు అమూల్యమైనవని ఆయన రెండోసారి శాసనమండలికి ఎంపిక కావడం పట్ల ఆనందంగా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు, జాతీయ అధ్యక్షులు జేపీనడ్డాకు ఎమ్మెల్సీ స్థానంలో ఎన్డీఏ కూటమి తరుపున బిజెపికి సోము స్దానం కేటాయించడంతో ఈసంధర్భంగా అభినందనలు తెలిపారు సోము క్రమశిక్షణ నిబద్ధత నమ్మిన సిద్ధాంతం కోసం నీతి నిజాయితీగా దశాబ్దాలు పాటు జాతీయ వాద ఆలోచనతో పార్టీ అభివృద్ధి కోసం చేసిన కృషికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు పార్టీ కోసం అలుపెరగని కృషిచేసారని, పార్టీలో ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని ఇదే నిదర్శనం అన్నారు సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన సోము గతంలో శాసనమండలికి సభ్యులుగా ఏపీ బీజేపీ అధ్యక్షులుగా పార్టీ సేవలను ఒక సామాన్య కార్యకర్త నుండి ఎదిగిన వైనం అందరికీ ఆదర్శంగా నిలిచారని వీరబాబు ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఆలాగే శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల బిజెపి అధ్యక్షులు పున్యమంతుల శివాజీ, నియోజకవర్గ కన్వీనర్ దూడల శంకరనారాయణ,తలాటం అమ్మాజీ,జగన్నాద్ గిరి ఎంపిటిసి సభ్యులు కొప్పున లక్ష్మి,తలాటం వెంకటరమణ,దేవు పట్టాబి, నిమ్మలోని రాజేష్, పోలిశెట్టి శ్రీనివాసు, బండారు సత్యన్నారాయణ పలువురు బిజెపి శ్రేణులు ఉన్నారు.



## సంపాదకీయం

# చట్టసభలను చులకన చేయడం తగదు!

చట్టసభలకు ఎన్నికైన వారు..సభకు, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా నడుచుకోవాలి. సభలో ప్రజల పక్షాన నిలబడాలి. హోదాతో సంబంధం లేకుండా నడుచు కునేలా చూసుకోవాలి. అయితే తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర పరిస్థితి నెలకొంది. ప్రతిపక్షహోదా కలిగిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చట్టసభలకు రావడం లేదు. సభలో ప్రజాసమస్యలపై చర్చించడం లేదు. ప్రతిపక్ష హోదా ఉన్నా కూడా యాన సభకు రాకుండా మొహం చాటేస్తున్నారు. పదేళ్లపాటు సిఎంగా పని చేసిన కెసిఆర్ విపక్షానికి పరిమితం కావడంతో ఇక ప్రజలతో పనేం అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రభుత్వం బాగా పనిచేయడం లేదని, ఇక అంతు తేలుస్తానని బయటనుంచి మాట్లాడుతున్నారు. కానీ సభకు వచ్చి సమసయలను ప్రస్తావించడం, తన ప్రభుత్వ హయాంలో జరిగిన మంచిచెడులను చర్చించడం జరగడం లేదు. ఇది ఓ రకంగా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. అలాంటప్పుడు జీతభత్యాలు తీసుకోరాదు. నిజానికి ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లపై చర్చించాలి. వారికి కోట్లాది రూపాయలు చెల్లించాల్సిన అవసరమేముందో తేల్చాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బుతో వారు సుఖాలు అనుభవిస్తున్నారు. ఇకపోతే ఎ.పి అసెంబ్లీలో జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష నేత హోదా ఇచ్చే అంశం మీద ఆసక్తికర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప సభకు రానని మూర్ఖంగా వాదించడం జగన్‌కే చెల్లింది. 11 సీట్లతో ప్రతిపక్ష హోదా రావాలంటే రాదు. దానికి సభా సంప్రదాయాలు, నియమాలు ఉన్నాయి. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా, గతంలో ఎంపిగా పనిచేసిన జగన్ చట్టాల గురించి తెలుసుకోకుండా సభకు రానని చెప్పడం ఎన్నుకున్న ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. ప్రతిపక్షహోదా ఉన్న కెసిఆర్ రావడం లేదు..విపక్ష హోదా లేదు కనుక రాను పో అని జగన్ అంటున్నారు. ఇలాంటి నేతలను నమ్ముకుంటే ప్రజలు నట్టేట మునగడం ఖాయం. జగన్‌కి ప్రతిపక్ష హోదా ఇవ్వాలా వద్దా అనేది రాజకీయ నిర్ణయం కాదు. ఈ విషయంలో పార్లమెంటరీ సంప్రదాయాలు ఏం చెబుతున్నాయో పరిశీలించాలి. పార్లమెంటులో లేదా, అసెంబ్లీలో రాజకీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే కొన్ని నిబంధనలు పాటించాలి. రాజకీయ పార్టీగా గుర్తింపు పొందితే, ఆ పార్టీ పార్లమెంటు లేదా అసెంబ్లీ ప్రాంగణంలో కొన్ని వసతులు పొందడానికి వీలుంటుంది. ఇటువంటి గుర్తింపు సభాపతి నుంచి వస్తుంది. ఎన్నికల సంఘం దగ్గర రాజకీయ పార్టీగా నమోదు చేసుకొని ఎన్నికల్లో పోటీ చేస్తాయి రాజకీయ పార్టీలు. అటువంటి పార్టీలకు చట్టసభలో ఒక సీట్ వున్నా అవి పార్లమెంటులో రాజకీయ పార్టీలుగానే కొనసాగుతాయిగానీ సభాధ్యక్షుడి గుర్తింపు వుండదు. సభాధ్యక్షుడి గుర్తింపు పొందితేనే సభా ప్రాంగణంలో కార్యాలయానికి గది కేటాయింపు వంటి వసతుల కల్పనకు అవకాశం ఉంటుంది. స్పీకర్ ఆధ్వర్యంలో పనిచేసే బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశాలకు పిలుపు వస్తుంది. వసతుల కల్పనకు నిబంధనలు వేరుగా ఉంటాయి. దీనికి సంబంధించి పార్లమెంటులో మూడు నిబంధనలు పొందుపరిచారు. వాటినే అసెంబ్లీల్లో పాటిస్తున్నారు. కనీసం పదిశాతం సీట్లు పొందిన వారికే విపక్షపార్టీగా గుర్తింపు దక్కుతుంది. గత పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీకి విపక్షహోదా దక్కలేదు. అది కావాలని ఆ పార్టీ పట్టుబట్టలేదు. ఫలితంగా పది సంవత్సరాలు లోక్‌సభలో ప్రతిపక్ష నేత అన్న వ్యవస్థ లేకుండా గడిచింది. 2014లోనూ, 2019 లోనూ కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పటికీ దానికి పదో వంతు సంఖ్యా బలం లేదు. పదో వంతు సంఖ్యా బలం లేనప్పుడు ప్రతిపక్ష గ్రూప్‌గా గుర్తిస్తారుగాని ప్రతిపక్ష పార్టీగా గుర్తించక పోవటం గతంలో కూడా జరిగింది. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన ఎన్నికల్లో లోక్‌సభలో అతి పెద్ద ప్రతిపక్షంగా ఏ జాతీయ పార్టీ నిలువలేదు. ప్రాతీయ పార్టీ అయిన తెలుగు దేశానికి ప్రతిపక్ష గ్రూప్ అన్న గుర్తింపు దక్కింది. అయితే చట్టంలో ప్రతిపక్ష నేతగా గుర్తింపు పొందాలంటే పదో వంతు సభ్యులుండాలన్న నిబంధన అన్నది సంప్రదాయంగా వస్తున్న నిబంధన మాత్రమే. 1977లో మొదటిసారి ప్రతిపక్ష నాయకుడు అనే వ్యవస్థ ఏర్పడింది చట్టం ద్వారా. అయితే 1977లో అప్పటి జనతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టం ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపునకు కనీస సభ్యుల సంఖ్యను సూచించలేదు. సభలో అధికారపార్టీని వ్యతిరేకించే పార్టీలలో ఎక్కువమంది సభ్యులుండే పార్టీనేతను ప్రతిపక్ష నేతగా సభాధ్యక్షులు గుర్తిస్తారని పేర్కొన్నది. సభలో అధికార పక్షాన్ని వ్యతిరేకించే ప్రతిపక్ష పార్టీలు సమాన సంఖ్యా బలం కలిగి వుంటే ఏ పార్టీ నేతను ప్రతిపక్ష నాయకుడుగా గుర్తించాలనేది ఆ యా పార్టీల స్థితిగతుల ఆధారంగా సభాధ్యక్షుడు నిర్ణయిస్తారు. ఆ విధంగా సభాధ్యక్షుడి గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతకు కొన్ని సదుపాయాలు కల్పిస్తారు. సభ లోపల వెలుపలా కూడా. జీత భత్యాలు, వాహనం, సహాయ సిబ్బంది, అధికారిక నివాసం మొదలైనవి వస్తాయి.. ప్రతిపక్ష నేతకు కాబినెట్ మంత్రి హోదా కల్పించటం ఒక సంప్రదాయంగా వస్తున్నది. అయితే ఇక్కడ ముఖ్యమైన అంశం ఏమిటంటే ఒక పార్టీకి చట్టసభలో గుర్తింపు పొందటానికి అవసరమైన సభ్యులే లేకపోతే, అలాంటి పార్టీ నాయకుడికి ప్రతిపక్ష హోదా ఇచ్చే ప్రసక్తే లేదనేది 2014లో నాటి లోక్‌సభ స్పీకర్ తేల్చేశారు. ఇది రాజకీయపరమైన నిర్ణయం. ఈ వాదన 2014లో తెర మీదకు వచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పదో వంతు సభ్యులు కూడా లేరు. కాంగ్రెస్ పార్టీ దానిమీద ఏమీ రాద్ధాంతం చెయ్యలేదు. సభా కార్యకలాపాలకు దూరంగానూ లేదు. ప్రతిపక్ష నాయకుడిని సంప్రదించవలసిన ప్రతి సందర్భంలోను అప్పుడు కాంగ్రెస్ పార్టీ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌదరిని ప్రభుత్వం సంప్రదించింది. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నియామకాలు చేసే కమిటీలో ప్రతిపక్ష నేత కూడా సభ్యుడు. ఉదాహరణకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి నియామకం. అటువంటి నియామకాలప్పుడు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకున్నా నరేంద్ర మోడీ ప్రభుత్వం అధీర్ రంజన్ చౌదరిని సంప్రదించింది. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే ప్రతిపక్షనేత హోదా కావాలని జగన్ పట్టుబట్టడం అసమంజసం. తనకు దక్కదని తెలిసి కూడా ఆ హోదా కోసం ఆరాటపడటం హుందాతనం అనిపించు కోదు.

# భారీగా తగ్గిన మిర్చి ధరలతో అన్నదాతలు ఆందోళన

**ఆత్మహత్యలే శరణ్యం అంటున్నా అన్నదాతలు,**
**పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రావడం లేదంటూ**
**అన్నదాతల ఆందోళనలు,**
**పట్టించుకోని కేంద్ర,,రాష్ట్ర ప్రభుత్వాలు**








ఎమ్మిగనూరు,జనవరి,11 (శ్రీ చక్ర):- కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు, మంత్రాలయం,నందవరం, గోనెగండ్ల,పెద్దకడబూర్, కోసిగి, కౌతాళం మండలాల్లో అత్యధికంగా మిర్చి పంటలను సాగు చేస్తున్నారు. ఈసారి మిర్చి ధరలు భారీగా పతనం కావడంతో అన్నదాతలు ఆశలన్నీ నిరాశగానే మిగిలిపోవడంతో అన్నదాతలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక ఎకరా మిర్చి పంటకు లక్ష రూపాయలు దాక పెట్టుబడి పెట్టిన కూడా పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రావడం లేదంటూ అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం మిర్చి ధరలు భారీగా తగ్గడంతో పెట్టిన పెట్టుబడులకు,కూలీలకు కూడా సరిపడ డబ్బులు రావడం లేదంటూ అన్నదాతలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు పండించిన మిర్చి పంటను ఎక్కడన్నా కానీ రైతులు అమ్మడానికి వెళితే అక్కడ దళారీలు,కమిషన్ ఏజెంట్లు కుమ్మక్కై అన్నదాతలు పండించిన మిర్చి పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా ఒక క్వింటాలు కేవలం ఎనిమిది వేల రూపాయల నుండి 10 వేల రూపాయలకు మాత్రమే కొనుగో లు చేస్తున్నారని అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పండించిన మిర్చి పంటకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరను కల్పించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించకుండా అన్నదాతలను కాపాడటంలో ప్రభుత్వాలు నిమ్మేక్కి నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి పంటను వ్యవసాయ మార్కెట్ యార్డులో అమ్మబోతే హరివి,కొనబోతే కొరివి అన్న చందంగా గుంటూరు మార్కెట్ యార్డులో కమిషన్ ఏజెంట్లు, మార్కెట్ యార్డ్ దళారీలు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తు న్నారు. గుంటూరు మిర్చి మార్కెట్ యార్డులో కమిషన్ ఏజెంట్లు, కమిషన్ దళారీలు,అక్కడ వారు ఆడిందే ఆట,పాడిందే పాట అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నదాతలు, మహిళలు, ప్రజా సంఘాల నాయకులు, రైతు కూలీ సంఘం నాయకులు తీవ్ర ఆందోళ న వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించకుండా చాలా మొండి వైఖరిని అవలంబిస్తూ అన్నదాతలు ఆత్మహత్యలకు,బల్వాన్ మరణాలకు పాల్పడే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నదాతలు, రైతు కూలీ సంఘం నాయ కులు, ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. కోత కోసిన మిర్చి పంటను మార్కెట్లో అమ్మబోతే చాలా దారుణం గా కొనుగోలు చేస్తున్నారని అన్నదాతలు చేసేదేమీ లేక పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాకపోవడంతో అన్నదాతలకు ఆత్మహ త్యలే సారన్యమనే భావించి రాయలసీమలోని చాలా మంది గ్రామీణ ప్రాంతా రైతులు బల్వాన్ మరణాలకు పాల్పడుతున్నారని అన్నదాతలు,రైతు కూలీ సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి పంటకు ప్రభుత్వం వెంటనే మద్దతు ధరను కల్పించి ఒక క్వింటానికి మిర్చి ధర 20వేల రూపాయలకు ప్రకటించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నదాతలు,రైతు కూలీ సంఘం నాయకులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. లేకపోతే రాబోవు ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతామని అన్నదాతలు, రైతు కూలీ సంఘం నాయకులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. అన్నదాతలు పండించిన ప్రతి ఒక్క పంటకు ప్రభుత్వాలు మద్దతు ధరను కల్పించి ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా భారీగా నష్టపోయిన మిర్చి పంటల రైతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే ఆదుకునీ తక్షణ సహాయం క్రింద వెంటనే నష్టపరిహారాన్ని చెల్లించాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని అన్నదాతలు మహిళలు, ప్రజా సంఘాల నాయకులు, రైతుకూలీ సంఘం నాయకులు కోరుతున్నారు.

# విలేకరి పై అనుచితంగా ప్రవర్తించినవ్యక్తి పై చర్యలు తీసుకోవాలి...

**అన్నవరం పి.ఎస్ లో కేసు నమోదు**
**తహశీల్దార్ కు వినతి పత్రం**
**అందించిన శంఖవరం పాత్రికేయులు**
**ఏపీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్...**



శంఖవరం మార్చ్ 11 ( శ్రీచక్ర ): స్థానిక అన్నవరం, మండపం గ్రామాల సరిహద్దులో ఈనెల 5వ తేదీన ( గ్రావెల్ ) పోలవరం కాలువ మట్టిని అక్రమ రవాణా జరుగుతున్న విషయం తెలుసుకున్న ఒక పత్రిక, ఛానల్ విలేకరి వెళ్ళగా ,ఆ విలేకరి పై అనుచితంగా ప్రవర్తించినవ్యక్తి పై చర్యలు తీసుకోవాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల లోవరాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన శంఖవరం లో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.బాధిత విలేకరికి మద్దతుగా మంగళవారం ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బోట్ల లోవరాజు, శంఖవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కేలంగి.హరినాథ్ ఆధ్వర్యంలో మండలం పాత్రికేయులు బాధిత విలేకరి శ్రీనివాస్ తో కలిసి మట్టి మాఫియాకు చెందిన బండారు.సురేష్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ శంఖవరం తహశీల్దార్ తాతారావుకు వినతిపత్రం అందజేశారు. అన్నవరంలో మట్టి, గ్రావెల్ మాఫియా చెలరేగిపోతుందనడంలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనలేనిదర్శనంగా చెప్పుకోవచ్చుని బోట్ల లోవరాజు అన్నారు. ఎందుకంటే గడిచిన నెలలో మట్టి మాఫియా అన్నవరంలో ముస్లింలకు చెందిన స్మశాన భూమిలో మట్టి తవ్వేయడంతో పముస్లిం లకు చెందిన సమాధులలో కళేబరాలు సైతం మట్టితోపాటు బయటపడడంతో తీవ్ర వివాదం చోటుచేసుకుంది. దీనితో ముస్లిం సంఘాలు తీవ్ర ఆందోళన, నిరసనచేపట్టారని ఆయన వివరించారు. ఆ సమయంలో స్థానిక పెద్దలతో కలిసి పోలీసుల మధ్య రాజీ కుదిర్చిన విషయం మరువక ముందే టిడిపికు చెందిన బండారు.సురేష్ అనే వ్యక్తి అన్నవరంలో ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూముల్లోనూ, పుష్కర, పోలవరం కాల్వల మట్టిని రాత్రి వేళల్లో తరలిస్తుండడంతో అన్నవరంకు చెందిన విలేకరి మామిడి.శ్రీనివాస్ తన ఛానల్ లో ప్రసారం చేసేందుకు మట్టి దోపిడిని చిత్రీకరిస్తుండగా బండారు.సురేష్ నోటి దురుసుగా మాట్లాడుతూ, చిత్రీకరించేందుకు వీలులేనివిధంగా ప్రైవేటు పార్టులను చూపిస్తూ సదరు విలేకరి శ్రీనివాస్ ను బెదిరింపులకు గురిచేయడం బాధాకరమని ఆయన అన్నారు.సహజ వనరులన్నీ దోపిడి మయంగా మారిపోయి, అడ్డు వచ్చిన వారందరినీ భయభ్రాంతులకు గురిచేయడమే పనిగా గ్రావెల్ మాఫియా పెట్టుకున్నారని శంఖవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కే.హరినాథ్ అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ప్రజలు ఎన్నో ఆశలతో సంక్షేమ పాలన అందిస్తారనే ఆకాంక్షతో ఎదురుచూస్తుండగా, కూటమి నేతలకు వైసిపి రక్తం ఎక్కిందో లేక వారి గాలి వీరికి సోకిందో ఏమోగాని, యథా రాజా... తదా ప్రజా... అన్న రీతిలోనే వీరి పాలన, దోపిడి కొనసాగుతుందన్నారు. అంతా యథాతథంగానే ఉందనడంలో ఎటువంటి సందేహం లేదుని అధ్యక్షులు హరినాథ్ విమర్శించారు.ఎందుకంటే ఎవ్వరైనా ప్రశ్నిస్తే... వారి హయాంలో మీరు ఏమి చేసారు, ఇప్పుడు మేము చేస్తేనే తప్పా అనే రీతిలో కూటమి నేతలు తిరిగి ప్రశ్నించే స్థాయికి వచ్చారని,దీనికి ఉదాహరణే అన్నవరం విలేకరుపై జరిగిన సంఘటన నిదర్శనం అని ఆయన అన్నారు. బాధిత విలేకరి శ్రీనివాస్అవమానకర, అమానవీయ ఘటన పై అన్నవరం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా, సెక్షన్ 126/2, 115/2, 351/2 లతో కేసు నమోదు చేసారు. అలాగే ఘటన ప్రాంతంలోని ఒక జెసిబి, ఒక టిప్పర్ ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్యక్రమంలో పాత్రికేయులు యు వెంకటరమణ, రేలంగి దొరబాబు, బైరా రామారావు, నక్కా శ్రీనివాసరావు, పర్వత రామకృష్ణ, దూది సూర్య, సకిరెడ్డి గోవిందు, దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ మరింత బలోపేతం చేయడానికి రాజకీయపార్టీ నాయకులకు ఎన్నికల సంఘం ఆహ్వానం



భీమవరం మార్చి 11( శ్రీ చక్ర)×చట్టపరమైన పద్ధతిలో ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి పరస్పర చర్య కోసం పార్టీ అధ్యక్షులు,సీ నియర్ నాయకులను ఎన్నికల సంఘం ఆహ్వానిస్తుందని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.× ఓటరు నమోదు అధికారి, జిల్లా ఎన్నికల అధికారి లేదా ముఖ్య ఎన్నికల అధికారి స్థాయిలో ఏవైనా పరిష్కరించని సమస్యల కోసం ఏప్రిల్ 30, 2025 నాటికి అన్ని జాతీయ రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి భారత ఎన్నికల సంఘం సూచనలను ఆహ్వానిం చినట్లు పేర్కొన్నారు. ఈ రోజు రాజకీయ పార్టీలకు జారీ చేసిన వ్యక్తిగత లేఖలో, కమిషన్ ఏర్పాటు చేసిన చట్టానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి, పరస్పర అనుకూలమైన సమయంలో పార్టీ అధ్యక్షులు మరియు పార్టీ సీనియర్ సభ్యులతో పరస్పర చర్చలను ఆశిస్తోందని తెలిపారు. ఇదివరలో, గత వారం భారత ఎన్నికల సంఘం కాన్ఫరెన్స్ సందర్భంగా, ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ జ్ఞానేష్ కుమార్ అన్ని రాష్ట్రాలు/యూనియన్ టెర్రిటరీల ముఖ్య ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు మరియు ఓటరు నమోదు అధికారులను రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా పరస్పర చర్చలు జరపాలని, అటువంటి సమావేశాలలో అందిన ఏవైనా సూచనలను చట్టపరమైన పద్ధతిలో ఖచ్చితంగా పరిష్కరించాలని మరియు మార్చి 31, 2025 లోగ కమిషన్‌కు చర్య తీసుకున్న నివేదికను సమర్పించాలని ఆదేశించనట్లు కలెక్టర్ తెలిపారు.రాజ్యాంగం మరియు ఎన్నికల ప్రక్రియల యొక్క అన్ని అంశాలను చట్టబద్ధమైన పద్ధతి ప్రకారం కమిషన్ గుర్తించిన 28 వాటాదారులలో రాజకీయ పార్టీలు కీలకమైన వాటాదారులలో ఒకటి. కమిషన్ రాజకీయ పార్టీలకు రాసిన లేఖలో ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 ఽ 1951; ఓటర్ల నమోదు నియమా లు, 1960; ఎన్నికల నియమాల ప్రవర్తన, 1961; గౌరవ సుప్రీం కోర్టు ఆదేశాలు మరియు భారత ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు, మాన్యువల్‌లు మరియు హ్యాండ్‌బుక్‌లు (ఇఅఎ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి) స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించడానికి వికేంద్రీకృత, బలమైన మరియు పారదర్శక చట్టపరమైన పద్ధతిలో ఏర్పాటు చేశాయని పత్రికా ప్రకటన ద్వారా జిల్లా కలెక్టర్ తెలిపారు.

# కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించిన వినాయక స్కూల్ విద్యార్థి...!



కాజులూరు, మార్చి 11(శ్రీచక్ర)అంతర్జాతీయ కరాటే పోటీల్లో తమ పాఠశాల విద్యార్థి రాజేష్ బంగారు పతకంసాధించి నట్లు కాజులూరు వినాయక పాఠశాల కరస్పాండెంట్ తిరగాటి కిషోర్ తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ఈనెల 1, 2 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ కరాటీసబ్ జూనియర్స్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థి వనుం చైతన్య రాజేష్ కుమిటి విభాగంలో బంగారు పతకం, కటాస్ విభగంలో కాంస్య పతకం సాధించాడని తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ కి శిక్షణ ఇచ్చిన కరాటీ శిక్షకులు శేఖర్ ని మండల విద్యాశాఖ అధికారులు డేవిడ్, జాన్, మండల పరిషత్ అబివృద్ధి అదికారి జె.రాంబాబు, పాఠశాల కరస్పాండెంట్ తిరగాటి కిషోర్, పాఠశాల సిబ్బంది తదితరులు ఈసంధర్భంగా అభినందించారు.

## అన్న క్యాంటీన్ పరిశీలించిన కమిషనర్





కల్లూరు, మార్చి 11 (శ్రీచక్ర): నగరంలోని సెట్కూర్ కార్యాలయం వద్దనున్న అన్న క్యాంటీన్‌ను మంగళవారం నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పరిశీలించారు. అల్పాహార రుచిని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. టోకెన్ల జారీ, ఆహారం వడ్డింపు, స్వచ్ఛత, తాగునీటి వసతులకు సంబంధించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అంతకన్నా ముందు జగన్నాథ గట్టుపై టిడ్కో నందు ఎస్బిఐ బ్యాంకు సహకారంతో నర్సరీ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా బంగారుపేట, కొత్త బస్టాండ్, ఆనంద్ థియేటర్ కూడలి ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో యస్ఈ జి.రాజశేఖర్, ఎంఈ సత్యనారాయణ, డిఈఈలు గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, ఏఈ నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూలుకు నగరపాలక వినూత్న యత్నం

### బకాయి భవనం వద్ద శాంతియుత నిరసన

### అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ




కర్నూలు, మార్చి 11 (శ్రీచక్ర): కర్నూలు నగరపాలక సంస్థ సౌకర్యాలను ఉపయోగించుకుంటూ పన్నులు చెల్లించని బకాయిదారులపై నగరపాలక కొరడా ఝుళిపిస్తోంది. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో పేరుకుపోయిన లక్షల రూపాయల బకాయిలు రాబట్టేందుకు అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ వినూత్న కార్యక్రమానికి నాంది పలికారు. స్థానిక అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్‌లోని డ్రస్ సర్కిల్ వాణిజ్య సముదాయానికి సంబంధించి రూ. 6.79 లక్షల బకాయిలను చెల్లించకపోవడంతో మంగళవారం డ్రస్ సర్కిల్ ఎదుట అదనపు కమిషనర్, రెవెన్యూ అధికారులు శాంతియుత నిరసనగా వ్యక్తం చేశారు. తక్షణమే బకాయిలు చెల్లించకపోతే నగరపాలక నుండి పొందుతున్న సదుపాయాలన్నీ ఆపేస్తామని అధికారులు యజమాన్యానికి హెచ్చరించారు. దీంతో స్పందించిన యజమాన్యం సాయంత్రం లోపు బకాయిలను చెల్లిస్తామని లిఖితపూర్వక లేఖను ఇవ్వగా, అధికారులు నిరసనను ఉపసంహరించుకున్నారు. అదేవిధంగా మేడం కాంపౌండ్ వాణిజ్య సముదాయాలకు సంబంధించి రూ. 5.57 లక్షల బకాయిలను తక్షణమే చెల్లించాలని, లేనిచో తదుపరి చర్యలు తీసుకుంటామని యాజమాని యం.ఉత్తమ్ కుమార్‌ను సైతం హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, రెవెన్యూ ఇంస్పెక్టర్లు భార్గవ్, తిప్పన్న, ఆర్.రాజు తదితరులు పాల్గొన్నారు.

## హోళగుంద పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ

### అసాంఘిక కార్యకలపాల పై ప్రత్యేక దృష్టి సారించాలి

### కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, మార్చి 11 (శ్రీచక్ర): హోళగుంద పోలీసు స్టేషన్ ను కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు, పోలీసు సిబ్బందికి సూచించారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తగిన సూచనలు, సలహాలు చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నేను సైబర్ స్మార్ట్ అనే అవగాహన కార్యక్రమంతో ప్రజలకు , విద్యార్థులకు అవగాహన కల్పించి సైబర్ నేరాల బారిన పడకుండా చేయాలని ఆదేశించారు. వివిధ కేసులలో పట్టు బడిన వాహనాలను డిస్పోజబుల్ చేయాలన్నారు. యు ఐ కేసులు తగ్గించాలన్నారు. రాత్రి గస్తీ బాగా పెంచాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ , ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీసు స్టేషన్ ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సిఐ వెంకటచలపతి, హోళగుంద ఎస్సై బాల నరసింహులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఆస్పత్రుల ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించాలి

### గర్భవతులను వంద శాతం నమోదు చేసి మాతృ మరణాలు జరగకుండా వైద్య సేవలందించాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, మార్చి 11 (శ్రీచక్ర): క్షేత్ర స్థాయిలో ఆస్పత్రుల ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వైద్య, ఆరోగ్య అంశాలపై వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన జిల్లా అధికారులు, జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మెడికల్ ఆఫీసర్ లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో పని చేస్తోందని తెలిపారు..వైద్య సేవలు అందుతున్న తీరుపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుంటోందని, కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అందిస్తున్న వైద్య సేవలపై ప్రజల నుంచి మంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందని, అలాగే జిల్లాలో అన్ని ఆస్పత్రులలో మంచి వైద్య సేవలందించి ప్రజల నుండి మన్ననలు పొందాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. గర్భవతులను వంద శాతం పోర్టల్ లో నమోదు చేసి వారికి సరైన వైద్య సేవలందించి మాతృ మరణాలు జరగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. చిప్పగిరి మండలం లో 89 శాతం మాత్రమే గర్భవతులకు రిజిస్టర్ చేశారని, సమస్య ఏంటని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను ప్రశ్నించారు..కొన్ని సచివాలయాల్లో వెనుకబడి ఉన్నామని, వెంటనే చేయిస్తామని మెడికల్ ఆఫీసర్ వివరించారు.. గర్భవతుల నమోదులో వెనుకబడిన మండలాల మెడికల్ ఆఫీసర్ లతో మాట్లాడుతూ గర్భవతులను రిజిస్టర్ చేయడం ప్రభుత్వం యొక్క ప్రాధాన్యత అని, ఈ అంశంపై అలసత్వం వహించకూడదని కలెక్టర్ ఆదేశించారు.. 85 శాతం లోపు పురోగతి చూపిన మండలాల అధికారులకు షోకాజ్ నోటీసు లు జారీ చేయాలని కలెక్టర్ డిఎంహెచ్ ఓ ను ఆదేశించారు.. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన కార్యక్రమాల అమలుకు సంబంధించి ఎక్కడ తప్పులు జరుగుతున్నాయి, ఎక్కడ వెనుకబడి ఉన్నాము అని ప్రతిరోజు ఒక గంట పాటు సమీక్ష చేసుకోవాలని కలెక్టర్ డి ఎం హెచ్ వో ను ఆదేశించారు. నవజాత శిశువులను రిజిస్టర్ నమోదు, వైద్య సేవలు అందించడంలో కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. శిశువుల నమోదు లో ఇండికేటివ్ టార్గెట్ కాకుండా ప్రసవం అయిన శిశువులు అందరినీ నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. నవజాత శిశువుల ఎక్కువ స్థాయిలో రిజిస్ట్రేషన్ చేయలేకపోవడానికి కారణాలు ఇన్స్టిట్యూషన్ డెలివరీ లు చేయలేకపోవడమా అని కలెక్టర్ వైద్యాధికారులను ప్రశ్నిస్తూ, కారణాలను విశ్లేషించుకుని ఈ అంశంలో పురోగతి సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) సర్వే కు సంబంధించి కూడా జనాభా అంతటికీ పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. చికిత్స అవసరం అని గుర్తించిన వారికి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. సర్వే లో కోసిగి, తుగ్గలి మండలాలు వెనుకబడి ఉన్నాయని, పురోగతి సాధించాలన్నారు. ఎక్కడైనా ఏఎన్ఎం లు తక్కువగా ఉంటే డెప్యుటేషన్ చేసి రేషనలైజేషన్ చేయాలని కలెక్టర్ డిఎంహెచ్వో ను ఆదేశించారు. ఎమ్ ఎల్ హెచ్ పి లు నీటి నమూనాలను వారానికి ఒకసారి పరీక్షించి, అందులో బ్యాక్టీరియా పాజిటివ్ ఉంటే, డిపీఓ కు పంపించి, క్లోరినేషన్ చేయించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎంహెచ్వో ను ఆదేశించారు..అభా ఐడి కార్డుల జనరేషన్ కు కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో అందిస్తున్న వైద్య సేవలపై కలెక్టర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ తో ఆరా తీశారు.. అలాగే హాస్పిటల్ డెవలప్మెంట్ పై చర్చించేందుకు హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు..వైద్య సిబ్బంది నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ను ఆదేశించారు.. నియామకాలను పారదర్శకతతో, నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఎంహెచ్వో శాంతి కళ, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు,కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం, అదనపు డిఎంహెచ్ఓ డా.భాస్కర్, డిసిహెచ్ఎస్ మాధవి, జిల్లా మలేరియా అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సార్వకాలిక సార్వజనీన శ్రేయోదాయకం శ్రీమద్రామాయణం

### కమలాపురం నందు ప్రారంభమైన తితిదే ధార్మికకార్యక్రమాలు







డోన్, మార్చి 11 (శ్రీచక్ర): యావత్ ప్రపంచంలో సార్వ కాలికమై, సార్వజనీనమై సర్వ జనులకు శ్రేయోమార్గాన్ని చూపించే అత్యుత్తమ గ్రంథం శ్రీమద్రామాయణం, ఆదర్శ పురుషుడు శ్రీ రామచంద్రుడు" అని తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మికోపన్యాసకులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రధానోపాధ్యాయులు డాక్టర్ తొగట సురేశ్ బాబు అన్నారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో డోన్ మండలం కమలాపురం గ్రామంలోని శ్రీ రామాలయం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నేటి నుంచి ఐదు రోజులపాటు కమలాపురం గ్రామంలో శ్రీమద్రామాయణం, మహాభారతం భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు భజన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. మొదటి రోజు ధార్మికోపన్యాసాలలో భాగంగా శ్రీ రామాయణం ప్రాముఖ్యత గురించి, లోకానికి ఆదర్శవంతమైన వ్యక్తిత్వాన్ని ప్రదర్శించిన రామచంద్రమూర్తి వైభవాన్ని గురించి, భార్యాభర్తల అనుబంధం, అన్నదమ్ముల అనుబంధం, పితృవాక్య పరిపాలన, సత్య ధర్మ పరాక్రమశీలత్వం మొదలైన విషయాల గురించి డాక్టర్ సురేశ్ బాబు వివరించారు. ఈకార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు నర్లా శివరామిరెడ్డి, హార్మోనిష్టు బుగ్గన తిమ్మారెడ్డి, తబలిష్టు జయరాజు, భజన మండలి సభ్యులు ఎద్దుల భాస్కర్ రెడ్డి, కె.సి. రామిరెడ్డి, కె.పి. రామిరెడ్డి, ఎద్దుల గోవింద రెడ్డి, కె.శేఖర్, పి.వెంకట రాముడు, వై శ్రీనివాస రెడ్డి, యం. రామసుబ్బారెడ్డి, పి.గోపాల్ రెడ్డి, జి.సుంకన్నతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమానికి రూ. 432 కోట్లు

### -టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి



మంత్రాలయం, మార్చి 11(శ్రీచక్ర) : పార్టీ ఆవిర్భం నుండే తెలుగుదేశం మహిళా సాధికారతకు అత్యంత ప్రధాన్యత ఇస్తూ వచ్చింది. ఇంటిని సమర్థవంతంగా నడిపే మహిళ రాజకీయాల్లోనూ మరింత రానించి సత్తా చాటగలగానే గుర్తించిన అన్న ఎన్టీఆర్, పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి హక్కును కల్పించారు. దానికి కొనసాగింపుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళల ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా పథకానికి శ్రీకారం చుట్టి వారి జీవన స్థితిగతులను మార్చారు. మహిళల పేరు మీద ఇల్లు పట్టాలు ఇంటి నిర్మాణం భూమి కొనుగోలు వంటి పథకాలు ఎన్నో ఆచారనాత్మకంగా అమలు చేసి చూపించారు. దీనికి కొనసాగింపుగా కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ 2025-26 బడ్జెట్లో మహిళా శిశు సంక్షేమానికి రూ. 4332 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. అదే వైసిపి ప్రభుత్వం లో ఉచితంగా ఇల్లు ఇస్తానని నమ్మించి మాట తప్పి ఓటిఎస్ పేరుతో ఒక్కో మహిళల దగ్గర రూ. 10,000 నుంచి 30,000 వరకు బలవంతంగా వసూలు చేసారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వం. 2014-19 టిడిపి ప్రభుత్వంలో ఆడబిడ్డకు అండగా నిలిచేందుకు తెచ్చిన పెళ్ళి కానుకను 2019-24 లో రద్దు చేసింది ఈ వైసిపి ప్రభుత్వం. దిశ పేరుతో డ్రామ తప్ప జగన్ పాలనలో ఆడబిడ్డకు రక్షణగా నిలిచిన రక్షణ వ్యవస్థ అసలు లేనేలేనిది. గడిచిన ఐదేళ్లలో 0 వడ్డీ రుణాలు పరిమితి 3 లక్షలు కాగా చంద్రబాబు ప్రభుత్వం దాన్ని 5 లక్షలకు పెంచింది.అలాగే ఈ వడ్డీ రాయితీ రుణాలను కూటమి ప్రభుత్వం త్వరలోరూ. 10 లక్షలకు పెంచనుంది. బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేలా పెట్టుబడి రాయితీని 35 శాతం నుంచి 45 శాతం కు పెంచిన ఘనత మా కూటమి ప్రభుత్వందే. అలాగే ఎన్నికల హామీలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం అంగన్వాడి ఆశావర్కర్లు ఎన్నాళ్ళుగా ఎదురుచూస్తున్న గ్రాట్యుటీ చెల్లింపులకు శ్రీకారం చుట్టి అంగన్వాడీ గ్రాట్యూటీ చెల్లింపుల కోసం బడ్జెట్లో రూ.60 కోట్ల కేటాయించినది ఏకైక కూటమి ప్రభుత్వం అని మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి తెలిపారు.

## నర్సింగ్ విద్యార్థులే ప్రాణదాతలు

### రిటైర్డ్ డీయస్పీ మహబూబ్ బాషా





కర్నూలు, మార్చి11 (శ్రీచక్ర): నర్సింగ్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులే ప్రాణదాతలని ఆయత్ ఫౌండేషన్ అధ్యక్షుడు, రిటైర్డ్ డియస్పీ మహబూబ్ బాషా అన్నారు. రోగులకు సేవ చేయడంలో వైద్యులతో పాటు నర్సులు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. మంగళవారం స్థానిక సీతారామ్ నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు ఏర్పాటు చేసిన ల్యాంప్ లైటింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రైతు, జవాన్ ఎంత ముఖ్యమో వైద్య రంగంలో వివిధ కోర్సులు చదువుతున్న విద్యార్థులూ అంతే ముఖ్యమని అన్నారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ మంజులవాణి మాట్లాడుతూ అమ్మాయిలతో సమానంగా అబ్బాయిలు కూడా నర్సింగ్ విద్యను అభ్యసించడానికి ముందుకు రావడం హర్షనీయమని అన్నారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రి బాయి మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు తెల్లని యూనిఫాం ధరించే విషయంలో నిక్కచ్చిగా ఉండాలని అన్నారు. నర్సింగ్ స్కూలు ప్రిన్సిపల్ వినోదిని మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణను అలవరచుకోవాలని అన్నారు. సీతారాం సంస్థల చైర్మన్ సీతమ్మ మాట్లాడుతూ నర్సులు రోగుల పట్ల ప్రేమ, మానవత్వంతో వ్యవహరించాలని కోరారు. ప్రిన్సిపాల్ విజయ రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ తమ కళాశాలలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పే దిశగా తాము ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద ఘటనపైగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి టి.జి భరత్

అమరావతి,మార్చి11(శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఆదోని మండలం పాండవగల్లు రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## శ్రీ మఠంలో ద్వాదశి పూజలు

మంత్రాలయం, మార్చి 11(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మంగళవారం ద్వాదశి పూజలు ఘనంగా జరిగాయి. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో ముందుగా గ్రామ దేవత మంచాలమ్మకు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్నికి విశేష పంచామృతాభిషేకం, ఫల పుష్పాభి షేకం, ఉత్సవ రాయల పాద పూజ, కనక మహా పూజ, సుప్రభాత సేవ, తులసి అర్చన నిత్య నిర్మల్య అభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మూల బృందావనాన్నికి స్వర్ణ కవచ అలంకరణలో సుందరంగా అలంకరించారు. సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. భక్తులు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకుని మూల రామ దేవతల పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం శ్రీ ప్రహ్లాద రాయలను గజ, కొయ్య, వెండి, బంగారు, నవరత్న రథోత్సవాలపై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు. ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలకు ఉయ్యాల సేవ చేసి మహా మంగళహారతి ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు రథోత్సవాల్లో పాల్గొన్నారు.



## విశ్రాంత అదనపు ఎస్పీ పృధ్వీనారాయణకు ఘన నివాళులు



విజయవాడ,మార్చి11(శ్రీచక్ర): అమెరికాలో ఈ నెల 3వ తేదీన కన్నుమూసిన విశ్రాంత అదనపు ఎస్పీ బి.హెచ్.పృధ్వీనారా యణ భౌతికకాయాన్నికుటుంబసభ్యులుమంగళవారం తెల్లవారుజా మున విజయవాడ తీసుకొచ్చారు. బంధుమిత్రుల సందర్శనార్థం భౌతికకాయాన్ని బందరు రోడ్డులోని 'లీలా గ్రాండ్' హోటల్ వద్ద వుంచారు. ఆయనసన్నిహితులు,మాజీ శాససభ్యులు వంగవీటిరాధాకృష్ణ, సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు, బంధుమిత్రులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, విశ్రాంత ఐపీఎస్ అధికారులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు విచ్చేసి, పృధ్వీనారాయణ భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు. బుధవారంఉదయంవిజయవాడలోఅంత్యక్రియలు జరగనున్నాయని పోలీసు ఉన్నతాధికారి వెంకట నారాయణ తెలిపారు.

## రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



గద్వాల, మార్చి 11(శ్రీచక్ర): ఈ నెల 10వ తేదీన రోజు రాత్రి గద్వాల్, శ్రీరామ్ నగర్ స్టేషన్ మధ్యన కిలో మీటర్ నెంబర్ గల 184 వద్ద ఒక గుర్తు తెలియని మనిషి వయసు 40-45 అను అతడు రైలు బండిలో ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తు రైలు నుండి జారీ పడి మరణించడం జరిగింది. అట్టి వ్యక్తినీ గద్వాల ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీలో భద్రపరచడం జరిగింది. అతను బ్లాక్ అండ్ వైట్ కలర్ టీషర్ట్, గ్రే కలర్ లోయర్ ప్యాంటు ధరించి ఉన్నాడు. కుడి మోచేతి వద్ద పుట్టు మచ్చ కలదు గుర్తు పట్టిన వారు గద్వాల్ రైల్వే పోలీసు వారిని సంప్రదించాలని సూచించారు. ఫోన్:8341252529, 8712658608

## గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

హైదరాబాద్, మార్చి 11 (శ్రీచక్ర): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ మేరకు విధి విధానాలు ఖరారు చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. మార్చి 13 నుంచి దరఖాస్తులు చేసుకోవచ్చు. గతంలో ఇచ్చిన నంది పురస్కారాల స్థానంలో ఇక ప్రతియేటా గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ పేరిట ఇవ్వనున్నారు. ఈసారి పురస్కారాల ప్రదానోత్సవం తేదీ కొంచెం అటు ఇటు కావచ్చు! కానీ, వచ్చే ఏడాది నుంచి ఉగాది రోజునే ఇవ్వాలని నిర్ణయించారు. 2013 నుంచి గత ప్రభుత్వం సినిమా అవార్డులు ఇవ్వనందున వాటిని కూడా పరిగణనలోకి తీసుకుని ఒక్కో ఏడాదికి ఒక్కో ఉత్తమ చిత్రానికి పురస్కారం ఇవ్వనున్నారు. 2024వ సంవత్సరానికి నటీనటులు సాంకేతిక నిపుణుల వ్యక్తిగత అవార్డులతో పాటు ఉత్తమ ఫీచర్ ఫిల్మ్, బాలల చిత్రం, జాతీయ సమైక్యత చిత్రం, పర్యావరణం, చారిత్రక సంపద తదితర విభాగాల సినిమాలకు గద్దర్ అవార్డులు ఇవ్వనున్నారు. అలాగే యువ ప్రతిభను ప్రోత్సహించేందుకు తొలి ఫీచర్ ఫిల్మ్, సోషల్ ఎఫెక్ట్ ఫిల్మ్, డాక్యుమెంటరీ ఫిల్మ్, షార్ట్ ఫిల్మ్, యానిమేషన్ ఫిల్మ్ విభాగాల్లోను పురస్కారాలు నగదు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు. తెలుగు సినిమా పై పుస్తకాలు, విశ్లేషణాత్మక వ్యాసాలు రాసే ఫిల్మ్ జర్నలిస్టులకు కూడా అవార్డులు ఇస్తామని తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు.

### శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు

కోటమార్చి 11 (శ్రీచక్ర): కోట మండలంలోని గోడల్ని పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఎండోమెంట్ అధికారి శశాంక్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మంగళవారం శ్రీ సంగమేశ్వరస్వామిదేవస్థానం లో హుండీ లెక్కింపు నిర్వహించగా 63 వేల 548 రూపాయలు ఉండినట్లు ఈవో శశాంక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారి శశాంక్,ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు,గూడలి మాజీ సర్పంచ్ పల్లెమల్లు.వీర రాఘవరెడ్డి,సీనియర్ టిడిపి నాయకులు,దేవస్థానం చైర్మన్ పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి,కార్తీక్ స్వామి, తదితరులు ఉన్నారు.



# ప్రయాణికులను నిలువునా దోచుకుంటున్న ఆర్టీసీ క్యాంటీన్ యాజమాన్యం !

కాకినాడ జిల్లా, అన్నవరం, మార్చి 11 ( శ్రీచక్ర ) : రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన అన్నవరం దేవస్థానం నకు ప్రతీ రోజు సత్యదేవుణ్ణి దర్శించుకునేందుకు వేలాది, లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. అన్నవరం వచ్చే భక్తులు, యాత్రికులు చాలా వరకు ప్రభుత్వనీ ఆధీనంలో నడుస్తున్న ఏపిఎస్ ఆర్ టిసి లో ప్రయాణిస్తుంటారు. ప్రయాణికులు ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఉన్న క్యాంటిన్ లో తమ ఆకలి తీర్చుకునేందుకు అల్పాహారం, భోజనం చేస్తుంటారు. ఇదే అదనుగా క్యాంటిన్ నిర్వాహకులు అటు భక్తులను, ఇటు ప్రయాణికులను అల్పాహారం పేరుతో నిలువునా దోచుకుంటున్నారు. క్యాంటీన్లో ప్రయాణికులకు అందిస్తున్న ఆహారాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అక్రమార్జన చేస్తున్నారు. అల్పాహారానికి ధర ఎందుకు ఎక్కువ తీసుకుంటున్నారు అని అడిగితే ఇక్కడ ధరలు ఇంతే , నచ్చితే తిను లేకపోతె వెళ్ళు అని క్యాష్ కౌంటర్ ఉన్న వ్యక్తులు ప్రయాణికుల పట్ల ( అమర్యాదగా ) నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు అని ప్రయాణికులు వాపోతున్నారు .క్యాంటీన్ లో ఎక్కడ కూడా ధరల పట్టిక బోర్డు కూడా ప్రదర్శించకుండా వాళ్లకు నచ్చినట్టు, నచ్చిన ధరలతో ప్రయాణికులను దోచుకుంటున్నారు. క్యాంటిన్ లో పనిచేసే సిబ్బంది కూడా పరిశుభ్రత పాటించడం



SRI KRISHNA VILAS PURE VEG
APSRTC BUS STATION ,
ANNAVARAM
CELL : 7893055772
GST : 37ACNFS4123M1ZN

Name:
Date: 11/03/25 SELF SERVICE
10:26
Cashier: MORNING Bill No.: 350
Token No.: 402

| Item | Qty. | Price | Amount |
|---|---|---|---|
| Single Poori | 1 | 35.00 | 35.00 |
| Single Idly | 1 | 20.00 | 20.00 |
| Total Qty: 2 | | Sub Total | 55.00 |
| | | Grand Total | ₹55.00 |

Thank You : Visit Again




లేదన్నారు. ప్రయాణికులను దోచుకుంటున్న క్యాంటీన్ నిర్వాహకులపై చర్యలు తీసుకుని, ధరలను నియంత్రించాలని , ఆర్టీసీ ఉన్నత అధికారులను ప్రయాణికులు కోరుతున్నారు.

# సత్యదేవుణ్ణి దర్శించుకున్న సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి ఎన్ వి రమణ.







అన్నవరం , మార్చి 11 ( శ్రీచక్ర ) : అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారిని మంగళవారం నాడు సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి ఎన్ వి రమణ తమ కుటుంబం సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా ఆయనకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి వ్రతాన్ని ఆచరించి, ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. పండితులు ఆశీర్వచనం అందించగా దేవస్థానం ఈఓ సత్యదేవుని చిటపటాన్ని, ప్రసాదాన్ని అందించారు

## పేర్రాజు పంతులు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా రామకృష్ణ బాధ్యతలు



రామచంద్రపురం, మార్చి 11(శ్రీచక్ర) రామచంద్రపురం లో గల శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతన ప్రిన్సిపల్ గా డా, సి.హెచ్.రామకృష్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న డా,ఎన్.శ్రీనివాస్ (ఎఫ్ఎసి) ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ వై.పద్మజాకళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది డా,సి.హెచ్ రామకృష్ కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డా,సి. హెచ్ రామకృష్ణ మాట్లాడుతూ, ఈ కళాశాలకు ప్రిన్సిపల్ గా రావడం చాలా సంతోషంగా ఉందని, కళాశాల గదులు ,కళాశాల ప్రాంగణ పర్యవేక్షణ చేశానని ఇకపై కళాశాల అభివృద్ధి కొరకు మనమందరం కలిసి పని చేద్దామని తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపల్ డా, సి .హెచ్ .రామకృష్ణ ని కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పూలబొకేలు దుస్సాలువాతో ఘనంగా సత్కరించి ఆహ్వానించారు.

# అసంపూర్తి గృహనిర్మాణాలకు అదనపు ఆర్థికసాయం

**ఎస్టీలకు రూ.75వేలు, ఎస్సీ, బీసీలకు రూ.50వేలు**
**ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**
**జిల్లాలో 75344 మంది లబ్ధిదారులకు**
**ప్రయోజనం :జిల్లా కలెక్టర్ ఆనంద్**

శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు, మార్చి 11 2019-24 మధ్యకాలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు గృహాలు మంజూరై ఇంకను వివిధ దశలలో అసంపూర్తిగా నిర్మాణంలో వున్న ఇళ్లను పూర్తి చేయడానికి అదనంగా ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా ఆనంద్ తెలిపారు. ఈ మేరకు గృహనిర్మాణశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జారీ చేసిన జి.ఓ.ఆర్టీ నెం.9, తేది.10.03.2025 ఉత్తర్వులు అందినట్లు చెప్పారు. ఎస్సీ, బీసీ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.75 వేలు మరియు అత్యంత వెనుకబడిన గిరిజనులకు రూ. లక్ష అదనపు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ సాకారంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇల్లు' ఏర్పరచాలనే దృఢనిశ్చయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పిఎంఎవై 1.0లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో వున్న గృహాలకు అదనంగా ఆర్థికసాయం అందించి ఆ ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రభుత్వం సంకల్పించినట్లు చెప్పారు. పిఎమ్ఏవై (అర్బన్) బిఎల్సీ-1.0, పిఎమ్ఏవై (గ్రామీణ్) -1.0 మరియు పి.ఎం.జన్మన్ పథకాల క్రింద ఇప్పటికే గృహాలను మంజూరు చేసిన లబ్దిదారులకు ఈ అదనపు ఆర్థిక సహాయం వర్తిస్తుందన్నారు. ప్రభుత్వం అందజేసే యూనిట్ కాస్టు రూ.1.80 లక్షలకు అదనంగా ఈ అదనపు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమెనిటీస్, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషిచేయాలని సూచించారు. జిల్లాలో 75344 మంది లబ్ధిదారులకు రూ.1199.85 కోట్లు నిధులు మంజూరు



: కలెక్టర్ ఆనంద్ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సాయం వలన జిల్లాలో 75344 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది. జిల్లాలోని ఆత్మకూరులో 8467, కందుకూరులో 6159, కావలిలో 10779, కోవూరులో 8696, నెల్లూరుసిటీలో 6690, నెల్లూరురూరల్ 8400, సర్వేపల్లి 19267, ఉదయగిరిలో 6886 ఇళ్లకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు రూ.1199.85 కోట్లు మంజూరైనట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయిన లబ్ధిదారులందరూ జూన్ నెలాఖరులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. లబ్ధిదారులందరూ కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక సహాయాన్ని వినియోగించుకుని సొంతింటికల సాకారం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అదే విధంగా నూతనంగా పిఎమ్ఏవై (అర్బన్) బిఎల్సీ-2.0, పిఎమ్ఏవై (గ్రామీణ్) -2.0 మరియు పి.ఎం.జన్మన్ తదితర పథకాల క్రింద యూనిట్ కాస్టుగా రూ.2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## గోగులాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు అందజేత.



రామచంద్రపురం, మార్చి 11(శ్రీచక్ర)ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారి సోదరి శ్రీ శ్రీ శ్రీ గోగులాంబ అమ్మవారి జాతర మహోత్సవం పురస్కరించుకుని భీమేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి వెలంపాలెంలోగల అమ్మవారి ఆలయం వరకు శోభాయాత్ర గా వెళ్లి అమ్మవారికి పట్టు వస్త్రములు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం ,శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని. సర్పంచ్ కొత్తపల్లి అరుణ, వెలంపాలెం గ్రామ సర్పంచ్ టేకిముడి సుజాత సత్యనారాయ,కంచు మూర్తి బాబూరావు,గోగులాంబ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైసీపీ ముఠా యువత పోరు జగన్ ఇంటి ముందు చేయాలి

### టిడిపి రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అక్కల

రామచంద్రపురం, మార్చి 11(శ్రీచక్ర)నేడు వైఎస్సార్ సీపీ తలపెట్టిన యువత పోరు వైసీపీ ముఠా జగన్ రెడ్డి ఇంటిముందు చెయ్యాలని టిడిపి రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అక్కల రిష్వంత్ రాయ్ అన్నారు. ఈవేరకు ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ బుదవారం తలపెట్టనున్న వైఎస్సార్సీపీ చేపట్టే ' యువత పోరు' కార్యక్రమం పోస్టర్ను వైసీపీ దొంగల ముఠా అంతాకలిసి విడుదలచేయడాన్ని ఆయన తప్పుపట్టారు. ఐదేళ్లలో గుర్తుకు రాని రీయింబర్స్మెంటు, వసతి దీవెన జగన్మోహన్రెడ్డి కి ప్రతిపక్షంలో ఉండగా గుర్తొచ్చిందా?అని ధ్వజమెత్తారు. 2014-2019 టీడీపీ పాలనలో ఏటా 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్ చేస్తే జగన్ రెడ్డి పాలనలో కేవలం 9 లక్షల మందికే ఇవ్వడాన్ని గుర్తు చేశారు.ఫీజు రీయింబర్స్మెంట్ -రూ.2,832 కోట్లు, అలాగే వసతి దీవెన బకాయిలు -రూ.989 కోట్లు, పీజీ ఫీజ్ రీయింబర్స్మెంట్ -రూ.450 కోట్లు బకాయిల







కుప్పపెట్టి,ఫీజులు కూడా విడతల వారీ చెల్లింపులు అని చెప్పి, నాడు కాలేజీలకు అంగీకరించకపోవడం ఏంటని అన్నారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులను పెద్ద కాలేజీలకు దూరం అయ్యారని ఈ పాపం నీది కాదా జగన్ రెడ్డిది కాదా అని ప్రశ్నించారు.ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.788 కోట్ల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసిందని గుర్తు చేశారు.వివిధ కళాశాలల్లో నిలిచిపోయిన 10లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లను విద్యార్థులకు అందేలా చర్యలు తమ ప్రభుత్వం తీసుకున్నదని తెలిపారు. 2024 జనవరిలో విడుదల చేయాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలని జగన్ ఇవ్వకుండా ఎగ్గొడితే విద్యాశాఖా మంత్రి నారా లోకేష్, ఆబకాయిలని విడుదల చేస్తూ, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేస్తున్నారని తెలిపారు అలాగే రైతుపోరు అన్నారు అట్టర్ ఫ్లఅప్ అయిందని, అయినా సిగ్గులేన రాజకీయ నేత జగన్ రెడ్డికి బుద్ధి రాదని ఆయన విమర్శించారు .ఇదంతా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారనీ ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు.

## జనసేన ఆవిర్భావ సభకు మెగా, అల్లు ఫ్యామిలీ

కాకినాడ, మార్చి 11,(శ్రీచక్ర) జనసేన పార్టీ ఏర్పడి సరిగ్గా 10 ఏళ్ళు పూర్తి చేసుకొని 11వ ఏటలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా, ఈ నెల మార్చి 14న పిఠాపురం లో కనివిని ఎరుగని రేంజ్ లో గ్రాండ్ గా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరగబోతుంది. ఇందుకు సంబంరందించిన ఏర్పాట్లు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. జనసేన పార్టీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రతీ జిల్లాకు వెళ్లి కార్యకర్తలను, పార్టీ నాయకులను ఆవిర్భావ దినోత్సవాలకు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిస్తున్నారు. ఇది వరకు జరిగిన ఆవిర్భావ




దినోత్సవ వేడుకలు వేరు, ఈసారి జరగబోతున్న వేడుకలు వేడుకలు వేరు. ఇంతకు ముందు పవన్ కళ్యాణ్ కేవలం ఒక పార్టీ అధ్యక్షుడిగా మాత్రమే ఆవిర్భావ దినోత్సవ సభలు నిర్వహించేవాడు. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ కి ఉప ముఖ్యమంత్రి హోదాలో నిర్వహించబోతున్నాడు. తనని 70 వేల ఓట్లకు పైగా మెజారిటీ తో గెలిపించిన పిఠాపురం ప్రజలకు కృతజ్ఞతగా పిఠాపురం లోనే ఈ వేడుకలను జరపబోతుండడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ సభకు దాదాపుగా ఆరు లక్షల మంది జనాలు హాజరు అవుతారని టాక్. కేవలం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అభిమానులే కాకుండా, ఇతర రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున అభిమానులు హాజరు అయ్యే అవకాశాలు ఉ ఒడడం తో ఏర్పాట్లు కూడా వచ్చే వాళ్లకు ఎలాంటి అసౌకర్యం గా ఉండకుండా ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. మార్చ్ 14వ తారీఖున సాయంత్రం నాలుగు గంటల నుండి ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రారంభం కానుంది. ఇదంతా పక్కన పెడితే ఒక భారీ విజయం తర్వాత జరుపుకుంటున్న పండుగ కావడంతో, ఈ వేడుకకు మెగా ఫ్యామిలీ మొత్తం హాజరు కాబోతుందా అనే సందేహాలు ఇప్పుడు సోషల్ మీడియా లో వ్యక్తం అవుతున్నాయి. చిరంజీవి నాగబాబు, రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్ వంటి వారితో పాటు అల్లు అర్జున్, అల్లు అరవింద్ వంటి వారు కూడా పాల్గొనబోతున్నారని టాక్. ఒకవేళ అల్లు అర్జున్, అల్లు అరవింద్ ఈ వేడుకల్లో పాల్గొంటే అభిమానుల ఆనందానికి హద్దులే ఉండవు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే చాలా కాలం నుండి మీడియా లో మెగా, అల్లు కుటుంబం మధ్య వివాదాలు ఉన్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. మా మధ్య ఎలాంటి విబేధాలు లేవు, మేమంతా ఒక్కటే అనే చాటి చెప్పేందుకే అల్లు ఫ్యామిలీ ఈ ఈవెంట్ కి హాజరు కాబోతున్నట్టు సమాచారం. అంతే కాదు అల్లు అర్జున్ కి అత్యంత ఆప్తుడైన బన్నీ వాసు మార్చి 14న జరగబోయే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోషల్ మీడియా మ్యానేజర్ గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. రీసెంట్ గానే ఆయన పాలకొల్లు కి సంబంధించిన అనేక మందిని జనసేన పార్టీ లో నాదెండ్ల మనోహర్ సమక్షం లో చేర్పించాడు.

# బీజేపీ టార్గెట్ ఫిక్స్ చేసుకుందా

రాజమండ్రి, మార్చి 11,(శ్రీచక్ర) బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు కి ఎమ్మెల్సీ సీటు దక్కింది. ఖాళీ అయిన 5 ఎమ్మెల్సీ స్థానాల్లో మూడు టిడిపి, ఒకటి జనసేన తీసుకోగా పట్టుబట్టి మరి బిజెపి మరొకటి తీసుకుంది. ఇంతవరకు బానే ఉంది కానీ ఆ ఒక్క సీటు ని బిజెపి హోమ్ వీర్రాజు కు కట్ట బెట్టడం పై టిడిపి శ్రేణుల నుండి విమర్శలు ఎక్కువవుతున్నాయి. సోము వీర్రాజు బిజెపికి అత్యంత నమ్మకమైన వ్యక్తి. పార్టీకి పూర్తిగా అంకితమైపోయిన నాయకుడు. అంతవరకు ఓకే కానీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సానుభూతిపరుడుగా టిడిపి శ్రేణులు భావిస్తుంటాయి. ఎందుకంటే గతంలో చంద్రబాబు నాయుడు పై ఆయన చేసిన విమర్శలే కారణం. బిజెపికి రాష్ట్ర అధ్యక్షుడుగా ఆయన ఉన్న సమయంలో టిడిపి అంటే మండిపడుతుండేవారు. ఆయన అధికంగా చేసిన విమర్శలు




తెలుగుదేశం పైనే. దానితో ఇప్పుడు ఎమ్మెల్సీ స్థానాన్ని ఆయనకు ఎలా కేటాయిస్తారు అంటూ క్షేత్రస్థాయి టిడిపి కార్యకర్తలు నుండి అసహనం వ్యక్తం అవుతోంది. నిజానికి ఈ సీటును బిజెపికి చెందిన ఉత్తరాంధ్ర నాయకుడు మాధవ్ కి కేటాయిస్తారని ప్రచారం జరిగింది. కానీ సడన్ గా సోము వీర్రాజు పేరు ఖరారైంది. ప్రస్తుతానికి శాసనమండలిలో వైసిపిదే బలం. అక్కడ తమ వాయిస్ బలంగా వినిపించడానికి కూటమి నాయకులు వైసిపి పాలన లో జరిగిన తప్పులను ఎండగట్టే నాయకులకే ఎమ్మెల్సీ సీట్లు కట్టబెడుతోంది. టిడిపి నుంచి గ్రీష్మ, జనసేన నుండి నాగబాబు ఆకోవకు చెందినవారే. బిజెపి నుండి మాత్రం గతంలో టిడిపి పై విమర్శలు చేసిన సోమ వీర్రాజుకి ఎమ్మెల్సీ సీటు ఇస్తే ఆ స్థాయిలో వైసీపీపై విరుచుకుపడతారా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. సోము వీర్రాజు మెగా ఫ్యామిలీకి సన్నిహితుడు. ఆయన గతంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అయిన వెంటనే హైదరాబాద్ వెళ్లి మరీ మెగా ఫ్యామిలీని కలిసి వచ్చారు. ప్రస్తుతం సోము వీర్రాజుకి ఎమ్మెల్సీ సీటు దక్కడం వెనక జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ రిఫరెన్స్ పని చేసింది అంటున్నారు. ఏపీలో ఎలాగైనా బలపడే ప్రయత్నాలు చేస్తున్న బిజెపి తగ్గట్టుగానే వ్యూహాలు పన్నుతోంది. అందులో భాగంగానే తమకు అత్యంత నమ్మకంగా ఉండే సోము వీర్రాజుకు ఎమ్మెల్సీ సేటు కేటాయించేలా చేసింది. ప్రస్తుతం ఏపీలో ఉన్న బిజెపి నాయకుల్లో అంతో ఇంతో మాస్ ఇమేజ్ ఉన్నది సోము వీర్రాజు కు మాత్రమే. ఆయనకు ఎమ్మెల్సీ కేటాయించడం ద్వారా కార్యకర్తలకు ఒక మెసేజ్ పంపినట్టు ఉంటుందని మరింతమంది బిజెపి వైపు తిరిగే ఛాన్స్ ఉంటుందనేది వారి ఆలోచన. మాధవ్ తో పోలిస్తే సోము వీర్రాజు కాస్త దూకుడుగా ఉ ఒడే వ్యక్తి. ఇది పార్టీని మాస్ లోకి తీసుకువెళ్లడానికి ఉపయోగపడుతుందని పార్టీ అధిష్టానం భావిస్తుంది. 2027లో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ స్థానాల్లో మాధవ్ కి సీటు ఇవ్వడం ద్వారా ఎన్నికలకు దగ్గరలో ఉత్తరాంధ్ర ప్రజలకు కూడా న్యాయం చేశామనే మెసేజ్ పంపే ఆలోచన బిజెపి హై కమాండ్ చేస్తోంది. అయితే కూటమిలో చేరింది అన్న ఒకే ఒక కారణంతో రాష్ట్రంలో ఖాళీ అయ్యే ప్రతి పదవి లోనూ బిజెపి వాటాకు రావడం పై అసహనం వ్యక్తం చేస్తున్నాయి టీడీపీ శ్రేణులు. ఇప్పటికే ఒక రాజ్యసభను ఆర్ కృష్ణయ్య కోసం తీసుకుపోయారు. విజయసాయి రెడ్డి ఖాళీ చేసిన స్థానాన్ని కూడా బిజెపి అడుగుతోంది. అది కాకుండా ప్రస్తుతం ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాల్లోనూ ఒకటి బీజేపీ పట్టుకుపోవడం అది కూడా చంద్రబాబుపై గతంలో విమర్శలు గుప్పించిన సోము వీర్రాజు కు కేటాయించడం పై టీడీపీ శ్రేణులకు మింగుడు పడడం లేదు.

## వాసం శెట్టికి ఏమైంది

కాకినాడ, మార్చి 11,(శ్రీచక్ర) పార్టీలో చేరిన కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఎమ్మెల్యే టిక్కెట్టు దక్కించుకుని, ఎన్నికల్లో గెలిచారు. ఎవ్వరూ ఊహించని విధంగా మంత్రి పదవిని దక్కించుకున్న అదృష్టవంతునిగా ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేరు మార్మోగిపోయింది.. అయితే ఎంత తక్కువ వ్యవధిలో ఓ మంత్రి స్థాయి వరకు ఎదిగారో.. అంతే తక్కువ సమయంలో ఆయన పనితీరుపై విమర్శలు ఎదుర్కొన్నారు. పార్టీ అంతర్గత మీటింగ్‌లో టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అసహనం వ్యక్తం చేసిన ఆడియో బయటకు వచ్చి సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ఆ తరువాత అసెంబ్లీకి ఆలస్యంగా వస్తున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కూడా వ్యాఖ్యానించడం.. ఇలా వరుసగా ఎదురైన చేదు అనుభవాలు మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ఒకింత ఇబ్బందికి గురిచేశాయి. అయితే రామచంద్రపురం నియోజకవర్గంలో ఇప్పుడు ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం చర్యల ద్వారా వాసంశెట్టి సుభాష్ ఇబ్బంది ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం నియోజకవర్గంలో అంతా తానై వ్యవహరిస్తున్నారని.. మరోవైపు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని సైతం పక్కన పెడుతున్నారని క్యాడర్ లో వినిపిస్తోంది. రామచంద్రపురంలో ఒకప్పటి టీడీపీ క్యాడర్ అంతా అంటీ ముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. దీనికి ప్రధానంగా మంత్రి సుభాష్ తండ్రి సత్యం చర్యలే కారణమన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అప్పట్లో సుభాష్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించిన వారిని పనిగట్టుకుని పక్కన పెట్టి ఎందులోనూ ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నది మరో ఆరోపణ. ఇదిలా ఉంటే పార్టీ కార్యకర్తల నుంచి అధికారుల వరకు అంతా మంత్రి సుభాష్ తండ్రి సత్యం పేరునే జపం చేయడం.. ప్రతీ అభివృద్ధి పనుల విషయంలోనూ ఆయన పేరు పనిగట్టుకుని చెప్పించుకోవడం ఇక్కడ అసలు ఎమ్మెల్యే సుభాష్‌నా లేక ఆయన తండ్రి సత్యంనా అన్నంతగా సామాన్య ప్రజలు కన్ఫ్యూజ్ అవుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఇంకా విచిత్రం ఏంటంటే మంత్రి సుభాష్ నియోజకవర్గంలో లేకపోయినా అన్నీ తానై మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం కానిచ్చేయడం, దానికి అధికారులు సైతం హాజరు అవ్వడం, ఆపై పబ్లిక్ రిలేషన్స్‌శాఖ అధికారులు సైతం ఆయన పేరుమీదే ప్రెస్‌నోట్ రిలీజ్ చేయడం కనిపిస్తోందని కొందరు బహిరంగంగానే విమర్శిస్తున్నారు...మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం ఎలాంటి రాజకీయ పదవిలో లేరు. మంత్రికి తండ్రి కావడంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. అదే పేరుతోనే నియోజకవర్గంలో అంతా చక్రం తిప్పుతున్నారని, వాసంశెట్టి సుభాష్ విజయం కోసం పనిచేసిన వారిని సైతం పట్టించుకోవడం లేదని క్యాడర్ అసంతృప్తిగా ఉంది. రామచంద్రపురం నియోజకవర్గంలో ఇటీవల మహాశివరాత్రిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమాల్లో మంత్రి వాసంశెట్టి సుభాష్ కంటే ఆయన తండ్రి సత్యం పేరే ప్రముఖంగా వినిపించింది. స్థానికంగా ఏమైనా ప్రకటనలు వచ్చినా వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ పేరుతోనే వెలువడుతున్నాయి. చాలా కార్యక్రమాల్లో మంత్రి సుభాష్ కంటే ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం పేరు ఎక్కువగా వినిపిస్తోందని చెబుతున్నారు. అన్నీ తానై తండ్రి నడిపిస్తున్నా.. మంత్రి వాసంశెట్టి సుభాష్ ఏం చేస్తున్నారని పార్టీ శ్రేణులు గుర్రుగా ఉన్నాయని తెలుస్తోంది.

# పార్టీ విధేయులకు పెద్ద పీట


విజయవాడ, మార్చి 11(శ్రీచక్ర) ( , సస్పెన్స్ వీడిపోయింది. దాదాపు నెల రోజులుగా టీడీపీ నుండి ఎవరు ఎమ్మెల్సీలు అవుతారంటూ జరుగుతున్న చర్చకు తెరపడింది . కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర, భీటీ నాయుడు పేర్లను టీడీపీ తరపున ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సి అభ్యర్థులు గా ప్రకటించారు చంద్రబాబు నాయుడు. మొత్తం ఐదు సీట్లు ఖాళీ అవగా మూడు టిడిపి, ఒకటి జనసేన, మరొకటి బిజెపి తీసుకున్నాయి. జనసేన తరపున ఇప్పటికే కొణిదెల నాగబాబు నామినేషన్ వేశారు. టిడిపి నుంచి చాలామంది ఆశావహులు పోటీపడినా చంద్రబాబు మాత్రం పై ముగ్గురికే ఎమ్మెల్సి లుగా స్థానం కల్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె గా 2017లో టిడిపిలో చేరిన కావలి గ్రీష్మ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గా, రాజాం నియోజకవర్గం ఇన్చార్జిగా పనిచేశారు. 2022లో ఒంగోలులో జరిగిన మహానాడు వేదికపై అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ గ్రీష్మ ఇచ్చిన స్పీచ్ టిడిపి క్యాడర్లో జోష్ నింపింది. అలాగే పార్టీ అధిష్టానం దృష్టిలో ఫైర్ బ్రాండ్ గా ఒక గుర్తింపుని తీసుకొచ్చింది. "మిస్టర్ సీయం " అంటూ జగన్ పై ఆమె విరుచుకుపడిన తీరు ఆమెను ఒక లీడర్ గా చాలామంది దృష్టిలో పడేలా పడేలా చేసింది. పార్టీ అధికారంలోకి రాగానే ఆమెకు కీలక పదవి గ్యారెంటీ అని అందరూ భావించారు. ఫైర్ బ్రాండ్ ఇమేజ్ కి తోడు మహిళా, దళిత అనే అంశాలు కూడా దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు ఎమ్మెల్సీ స్థానాన్ని గ్రీష్మ కు కేటాయించారు. బెందుల తిరుమల నాయుడు అలియాస్ బీటీ నాయుడు ఉమ్మడి కర్నూలు జిల్లాకు జుమల దిన్నె గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు. 1994లో టిడిపిలో చేరిన బీటీ నాయుడు 1996 నుండి మూడు సార్లు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడు. కడప అనంతపురం పార్లమెంటు నియోజకవర్గాల ఇన్చార్జిగా పనిచేసిన నాయుడు 2009, 2014 ఎన్నికల్లో కర్నూలు నుండి లోక్ సభకు పోటీ చేసి ఓడిపోయాడు. అయినా పార్టీ కి ఆయన చేసిన సేవలను గుర్తించిన చంద్రబాబు 2019లో టిడిపి నుండి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఇప్పుడు మరోసారి దాన్ని కంటిన్యూ చేస్తూ శాసనమండలికి ఎంపిక చేశారు తొలిసారిగా ఛాన్స్ దక్కించుకున్నారు గ్రీష్మ. ఆమె తల్లి ప్రతిభాభారతి సీనియర్ నేత. 1983 నుంచి 1999 వరకు వరుసగా ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చారు. ఉమ్మడి ఏపీ శాసనసభ మహిళా స్పీకర్ గా గుర్తింపు దక్కించుకున్నారు. అయితే ఆమె 2004, 2009, 2014లో ఓడిపోతూ వచ్చారు. అందుకే చంద్రబాబు 2019, 2024 ఎన్నికల్లో ప్రతిభా భారతికి ఛాన్స్ ఇవ్వలేదు. అయితే తన బదులు కుమార్తె గ్రీష్మకు అవకాశం కల్పించాలని ఆమె చాలాసార్లు కోరారు. ఇప్పుడు ఎమ్మెల్సీ రూపంలో అవకాశం కల్పించారు చంద్రబాబు. 2019లో వైసీపీఅధికారంలోకి వచ్చింది. తెలుగుదేశం పార్టీ నేతలపై విరుచుకుపడేది. ఆ సమయంలోనే టిడిపి మహానాడు తో పార్టీ శ్రేణులు యాక్టివ్ అయ్యాయి. ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేసిన మహానాడు టిడిపి పరిస్థితిని మార్చింది. మహానాడు వేదికగా కావలి గ్రీష్మ ప్రసంగం ఆకట్టుకుంది. ఏకంగా ఆమె తొడగొట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి సవాల్ చేశారు. మండలి లో అటువంటి ఫైర్ బ్రాండ్ మహిళా నేత ఉండాలని చంద్రబాబు భావించారు. అందుకే ఎమ్మెల్సీగా ఛాన్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది..ఉమ్మడి నెల్లూరు జిల్లా ఇసుకపల్లె గ్రామానికి చెందిన బీద రవిచంద్ర యాదవ్ యాదవ్ కు బీసీ నాయకుడుగా మంచి గుర్తింపు ఉంది. నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షుడిగా, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ ఆక్వా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం రవి చంద్రకు ఉంది. 2015లో తొలిసారి ఎమ్మెల్సీ అయ్యారు. నెల్లూరు జిల్లాలో సోమిరెడ్డి,నారాయణ లాంటివారు ఉన్నా పార్టీ వ్యవహారాలు రవిచంద్రకే అప్పగించేవారు. ఆనం రామనారాయణ రెడ్డి పార్టీలో చేరాక మాత్రం వారిరువురి మధ్య అంతగా పొసగడం లేదన్న వార్తలు ఉన్నాయి. అయితే అటు చంద్రబాబు ఇటు లోకేష్ ఇద్దరికీ సన్నిహితుడు కావడం 1999 నుండి పార్టీని అంటి పెట్టుకుని ఉండడం బీద రవిచంద్ర కు కలిసి వచ్చింది. దానితో చంద్రబాబు పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీద రవిచంద్ర ను ఎంపిక చేశారు. ఈసారి మూడు స్థానాలను వెనుకబడిన బలహీన వర్గాలకే కేటాయించాలని చంద్రబాబు భావించడంతో దళిత బిసి వర్గాల నుండి అభ్యర్థులను ఎంపిక చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## మూడో సంతానం, ఆవు దూడ ఆర్థిక సాయం

### విజయనగరం ఎంపీ సంచలన నిర్ణయం

విజయనగరం, మార్చి 11(శ్రీచక్ర) ),విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల జనాభా పెరుగుదల కోసం అందరూ ప్రయత్నించాలని, ఎక్కువమంది పిల్లల్ని కనాలని పిలుపునిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ఎంపి కలిశెట్టి ఆ దిశగా ప్రజలను ప్రోత్సహించేందుకు అడుగులు వేశారు. మూడవ బిడ్డకు జన్మనిచ్చిన మహిళలకు ప్రోత్సాహకాలను అందించనున్నట్లు తెలిపారు. తన విజయనగరం పార్లమెంట్ పరిధిలో ఎవరైనా మూడో బిడ్డకు జన్మనిస్తే ప్రోత్సాహకాలు కల్పిస్తానని ప్రకటించారు. మూడో బిడ్డ.. ఆడపిల్ల అయితే 50వేలు ఇస్తానని, మగ బిడ్డ పుడితే ఆవు, దూడ ఇస్తానని ప్రకటించారు. తనకు ప్రతినెల 3 లక్షల వరకు జీతభత్యాలు వస్తాయని ఆ మొత్తం నగదు ఈ తరహా ప్రోత్సాకానికే ఇస్తానని తెలియజేశారు. ఇది కేవలం తాను ఎంపీ పదవి ఉన్నంత వరకే కాదని శాశ్వతంగా కొనసాగిస్తానని అన్నారు. ఎంపీ కలిశెట్టి తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు జిల్లా వాసులు. తన తల్లి నేర్పిన సంస్కారంతో ప్రజలకు సేవ చేస్తున్నానని, తనకు ఆరుగురు అక్కచెల్లెళ్లు, ఒక కుమార్తె ఉన్నారని తెలిపారు. తన కుటుంబంలో ఇంత మంది మహిళలు ఉండటం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని, వారు తన పట్ల చూపిస్తున్న ప్రేమాభిమానాల వల్లే మహిళల కోసం ప్రత్యేకంగా ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు. తొలిసారి ఎంపీగా ఎన్నికైన కలిశెట్టి అప్పలనాయుడు అనేక వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నారు. ఢిల్లీలో తన క్వార్టర్స్ నుంచి పార్లమెంట్ వరకు సైకిల్‌పై ప్రయాణం చేసి అందరి దృష్టి ఆకర్షించారు. డిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యము తగ్గించాలంటే అందరూ సైకిళ్లు లేదా కాలుష్యం విడుదల కాని విధానాలను వినియోగించాలని కోరారు. అంతే కాకుండా తెలుగు భాష పరిరక్షణ కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇటీవల ప్రయాగరాజ్‌లో జరిగిన మహా కుంభమేళాలో తెలుగు వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్‌ను కోరి తెలుగువారి సౌకర్యాల కోసం కృషి చేశారు. ఇప్పటివరకు డిల్లీలో జరిగిన పార్లమెంట్ సమావేశాలకు ఒక్క రోజు కూడా గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా అన్ని సమావేశాలకు హాజరై పూర్తిస్థాయి హాజరు కనబరిచిన ఎంపీగా రికార్డ్ సృష్టించారు. ఇలా అనేక వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళ్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు.

# పక్కా వ్యూహాలతో కోటంరెడ్డి



నెల్లూరు, మార్చి 11(శ్రీచక్ర) ‹నెల్లూరు రూరల్ టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.. ఈ పేరు చెప్తేనే ఇప్పుడు వైసీపీ ఉలిక్కిపడే పరిస్థితి నెలకొంది. వైసీపీ అధికారంలో ఉండగా ఎన్నికలకు సుమారు ఏడాది ముందు అధికార పార్టీలో ఉండి అసమ్మతి బావుట ఎగురవేశారు ఆయన. దాంతో అప్పటి అధికార పార్టీ సందిగ్ధంలో పడింది. కోటంరెడ్డి విమర్శలను కట్టడి చేసేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఎట్టకేలకు కోటంరెడ్డి టీడీపీలో చేరడంతో.. పార్టీ ఫిరాయింపు చట్టం కింద ఆయనపై ఎన్నికల ముందు అనర్హత వేటు వేయించింది. సీన్ కట్ చేస్తే ఆయన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి ఘన విజయం సాధించారు. ఎన్నికలకు ముందు వరకు వైసీపీపై ఓ రేంజ్‌లో విమర్శలు వినిపించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆ తర్వాత సైలెంట్ అయ్యారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఆ తర్వాత అభివృద్ధి తన అజెండా అంటూ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గాల్లో కార్యకర్తలను ఆప్యాయంగా పలంకరించడం, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కావాల్సిన చర్యలు చేపడుతూ ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలోనే అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ఆయన దేశంలో మొట్టమొదటిసారిగా రికార్డు సృష్టించబోతున్నారు. ఏ ఎమ్మెల్యే చేయని విధంగా మొదటిసారిగా 105 పనులకు శంకుస్థాపనలు చేసేందుకు మార్చి 9 న ఉదయం 6 గంటల 30 నిమిషాల నుండి రాత్రి 10 గంటల వరకు యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకున్నారు. మరొ వారం రోజుల్లో 198 పనులకు శ్రీకారం చుట్టి మొత్తం 303 అభివృద్ధి పనులకి సంఖుస్థాపన చేయబోతున్నారు. 60 రోజుల్లో పనులు పూర్తి చేయించి.. మే 20న ప్రజలకు అంకితం ఇస్తామంటున్నారు.. అభివృద్ధి పనులకు ఈ స్థాయిలో శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే ఇప్పటివరకు దేశంలో ఎవరూ లేరని చెప్పవచ్చేమో. అలాంటి అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకోవడానికి ఇటు ప్రభుత్వ పెద్దలు, అటు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఒకసారి కాదు రెండుసార్లు కాదు నాలుగు సార్లు కూడా ఎమ్మెల్యేగా పనిచేసిన చాలామంది నేతలు నెల్లూరు జిల్లాలో ఉన్నారు. అప్పటి ఉమ్మడి జిల్లాలో కోటంరెడ్డిలా హ్యాట్రిక్ కొట్టిన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. ఎమ్మెల్యేగా వరుస విజయాలను అందుకుంటున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి భవిష్యత్తులో నెల్లూరు రూరల్ సెగ్మెంట్లో తనకు ఎదురులేకుండా చేసుకునేందుకు ఫౌండేషన్ పటిష్ట పరుచుకునే పనిలో పడ్డట్లు కనిపిస్తున్నారు. స్వపక్షంలో ఉండి విపక్షాన్ని ఇరుకున పెట్టే నేతల అటువంటి వారిలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఒకరు అని రాజకీయ వర్గాల్లో ఎవరైనా టక్కున చెప్పే విధంగా ఆయన వైఖరి ఉంటుంది. ఎమ్మెల్యే పదవిని సుదీర్ఘకాలం చేపట్టాలని, ఆ పదవి తనను విడిచి వెళ్ళకుండా ఉండాలంటే ప్రజాక్షేత్రంలో చేయాల్సిన పనులన్నీ చేయడంతో పాటు, నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చాలని కోటంరెడ్డి భావిస్తున్నారంట. మొత్తానికి అభివృద్ధికి సంబంధించి ఆయన గీస్తున్న భారీ స్కెచ్‌తో మిగిలిన ఎమ్మెల్యేలపై ప్రజల నుంచి తీవ్ర వత్తిడి పెరగడం ఖాయంగా కనిపిస్తుంది.

## భార్యపై హత్యాయత్నం చేసిన భర్త

తిరుపతి,మార్చి 11(శ్రీచక్ర) ,పెళ్లకూరు మండలం టెంకాయతోపు గుర్రపుతోటలో దారుణం జరిగింది. భార్య లక్ష్మిప్రియను అతి కిరాతకంగా స్క్రూడ్రైవర్తో భర్త హేమంత్ పొడిచాడు. లక్ష్మిప్రియ కేకలు విని స్థానిక యువకులు అక్కడికి చేరుకోవడంతో భర్త హేమంత్ పరారయ్యాడు. శ్రీ కాళహస్తి కి చెందిన హేమంత్ కుమార్ అనే యువకుడు కడప జిల్లా రైల్వే కోడూరు చెందిన లక్ష్మీ ప్రియ ను ప్రేమించి పెద్దలను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్నాడు. హేమంత్ కుమార్ పెళ్లైన కొద్ది రోజుల నుండే లక్ష్మి ప్రియాను కట్నం డబ్బులు కోసం వేధించడం మొదలుపెట్టాడు. పలుమార్లు లక్ష్మీప్రియపై దాడి చేసి కట్నం డబ్బులు తెస్తావా తేవా లేకుంటే నేను ఇంట్లో నుంచి తరిమేస్తానని కొట్టడంతో తన తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి అక్కడే ఉంటుంది. వివాహమైన సంవత్సరానికి మగ బిడ్డకు జన్మనిచ్చిన లక్ష్మీప్రియపై భర్త హేమంత్ కుమార్ అనుమానం పెంచుకున్నాడు. నాలుగు నెలల క్రిందట భార్య వద్దకు వెళ్లి నిన్ను బాగా చూసుకుంటాను నాతో వచ్చేయి మనం వేరు కాపురం ఉందామని చెప్పి కాళహస్తిలోని ఓ ఇంటిని అద్దెకు తీసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం భార్యభర్తల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో భార్యపై దాడి పాల్పడ్డాడు



# స్పోర్ట్స్ న్యూస్

## రచిన్ కాదు.. అసలైన ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అతనే: అశ్విన్

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా విజేతగా నిలిచింది. అద్వితీయమైన ప్రదర్శనతో ఓటమెరుగని జట్టుగా టైటిల్‌ను ముద్దాడింది. ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించి ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలోనే 3 టైటిళ్లు గెలిచిన జట్టుగా చరిత్ర సృష్టించింది. తుది పోరులో కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న రోహిత్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'అవార్డు దక్కగా.. అత్యధిక పరుగులు చేసిన న్యూజిలాండ్ ప్లేయర్ రచిన్ రవీంద్రకు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది. అయితే ఈ రెండు అవార్డుల ఎంపికపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయాలని, ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డును వరుణ్ చక్రవర్తికి ఇవ్వాల్సిందని అభిప్రాయపడుతున్నారు. టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సైతం వరుణ్ చక్రవర్తికి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డ్ ఇవ్వాల్సిందన్నాడు.'నా దృష్టిలో ఛాంపియన్స్ ట్రోఫీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ వరుణ్ చక్రవర్తే. అతను టోర్నీ మొత్తం ఆడకపోయినా..ఆడిన మ్యాచ్‌ల్లో తీవ్ర ప్రభావం చూపాడు. వరుణ్ లేకపోతే టీమిండియా పరిస్థితి మరోలా ఉండేది. అతనో ఎక్స్ ఫ్యాక్టర్. ఫైనల్లో గ్లెన్ ఫిలిప్స్ ఔట్ చేసిన విధానం అద్భుతం. నేను జడ్జీనైతే ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు వరుణ్ చక్రవర్తికే ఇచ్చేవాడిని. అందుకు అతను పూర్తి అర్హుడు.'అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా అభిప్రాయపడ్డాడు. ఈ టోర్నీలో మూడు మ్యాచ్‌లు ఆడిన వరుణ్ చక్రవర్తి 9 వికెట్లు పడగొట్టాడు. ఫైనల్లో రెండు కీలక వికెట్లు తీసాడు. అయితే ఫైనల్ మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తిని ముందుగా బౌలింగ్ తీసుకురావాడాన్ని తప్పుబడుతూ అశ్విన్ ట్వీట్ చేశాడు. ఈ ట్వీట్‌పై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశాడు. దాంతో తన ట్వీట్‌కు అశ్విన్ వివరణ ఇచ్చుకున్నాడు. 'నేను పెట్టిన ట్వీట్ రోహిత్ కెప్టెన్సీ గురించి భావించడం నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. అభిమానుల మూర్ఖత్వం ఇది. వరుణ్‌ను ముందుగానే బౌలింగ్ అటాక్‌లోకి తేవాలని న్యూజిలాండ్ ఆటతీరు మనపై ఎలా ఒత్తిడి తెచ్చిందో చెప్పడానికే ఆ ట్వీట్ చేశాను'అని వివరణ ఇచ్చాడు.



## రిషబ్ పంత్ ఇంట్లో వివాహ వేడుకలు.. తరలిరానున్న స్టార్ క్రికెటర్లు

కోసం టీమిండియా స్టార్ క్రికెటర్లు ఉత్తరాఖండ్ లోని ముస్సోరీలో వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ సోదరి సాక్షి పంత్ వివాహానికి హాజరుకానున్నట్లు తెలుస్తోంది. రిషబ్ పంత్ సోదరి వివాహ వేడుకలు మంగళవారం, బుధవారం ముస్సోరీని ఓ ప్రాంతంలో జరగనున్నట్లు తెలిసింది. ఈ వివాహానికి భారత కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని హాజరుకానున్నారు. రిషబ్ సోదరి సాక్షి పంత్ వ్యాపారవేత్త అంకిత్ చౌదరిని వివాహం చేసుకోబోతోంది. దాదాపు తొమ్మిది సంవత్సరాలు డేటింగ్ చేసిన తర్వాత వీరిద్దరూ గత సంవత్సరం నిశ్చితార్థం చేసుకున్నారు. 2024 జనవరిలో లండన్ లో జరిగిన ఈ జంట నిశ్చితార్థ వేడుకకు భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని కూడా హాజరయ్యారు. యూకేలో చదువుకున్న సాక్షి పంత్ సోషల్ మీడియాలో భారీగా ఫాలోవర్లను కలిగి ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ విజేత అయిన భారత జట్టులో రిషబ్ పంత్ సభ్యుడిగా ఉన్నాడు. భారత్ ఫైనల్లో న్యూజిలాండ్ ను ఓడించి మూడోసారి టైటిల్ ను గెలుచుకుంది. డిసెంబర్ 2022లో ఈ వికెట్ కీపర్-బ్యాటర్ ఒక ఘోర కారు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నాడు. అనేక శస్త్రచికిత్సలు, సుదీర్ఘ కాలం తర్వాత క్రికెట్ లోకి తిరిగివచ్చాడు. భారత్ టీ-20 ప్రపంచ కప్ గెలవడంలో సహాయం చేశాడు. టెస్టుల్లోకి తిరిగి వచ్చిన తర్వాత సెప్టెంబర్ 2024లో మ్యాచ్ విన్నింగ్ సెంచరీ చేశాడు అత్యధిక టెస్ట్ సెంచరీలు చేసిన భారత వికెట్ కీపర్ గా ధోని రికార్డును సమం చేశాడు. గత నవంబర్‌లో జెడ్డాలో 2025 ఐపీఎల్ మెగా వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ రూ.27 కోట్లకు కొనుగోలు చేసిన తర్వాత రిషబ్ పంత్ ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ ను కొనుగోలు చేయడానికి పంజాబ్ కింగ్స్ నిర్ణయించిన రూ. 26.75 కోట్ల బిడ్ ను లక్నో అధిగమించింది. మార్చి 22 నుంచి ప్రారంభమయ్యే ఐపీఎల్ 2025లో రిషబ్ పంత్ లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ గా అధికారికంగా ప్రకటించబడిన సంగతి తెలిసిందే.



## కేంద్ర క్రీడా శాఖ కీలక నిర్ణయం.. చిఈఎపై సస్పెన్షన్ ఎత్తివేత

కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసింది. తద్వారా దేశీయ టోర్నమెంట్ల నిర్వహణకు, అంతర్జాతీయ టోర్నమెంట్లకు జాతీయ జట్ల ఎంపికకు రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు మార్గం సుగమం చేసింది. కాగా, చిఈఎకి జరిగిన ఎన్నికల్లో సంజయ్ సింగ్ నేతృత్వంలోని ప్యానెల్ 2023 డిసెంబర్ 21న విజయం సాధించిన విషయం తెలిసిందే. సంజయ్ సింగ్ డబ్ల్యూఎఫ్ఐ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం అండర్-15, అండర్-20 జాతీయ పోటీలను ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం కేంద్ర ప్రభుత్వానికి ఆగ్రహం తెప్పించింది. రెజ్లర్లు పోటీలకు సిద్ధమయ్యేందుకు సమయం ఇవ్వకుండా ప్రకటన వెలువరించిన కారణంగా కొత్త కార్యవర్గంపై వేటు వేసింది. క్రీడా శాఖ విధివిధానాలను అమలు చేయలేదనే కారణంతో తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని 2023, డిసెంబర్ 24న క్రీడా శాఖ వెల్లడించింది. అయితే, ప్రస్తుతం దిద్దిబాటు చర్యలు తీసుకున్న కారణంగా డబ్ల్యూఎఫ్ఐపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని నిర్ణయించినట్లు క్రీడా మంత్రిత్వ శాఖ పేర్కొంది.



## విడాకుల రూమర్స్.. చాహల్‌తో ఉన్న ఫొటోలను రీస్టోర్ చేసిన ధనశ్రీ

టీమ్‌ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్ ధనశ్రీ వర్మ దంపతులు విడిపోతున్నారంటూ గత కొంత కాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. వీరిద్దరికీ విడాకులు కూడా మంజూరైనట్లు ఇటీవలే వార్తలు వచ్చాయి. ఈ విడాకుల రూమర్స్ వేళ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. తన భర్త చాహల్‌తో ఉన్న ఫొటోలను ధనశ్రీ రీస్టోర్ చేసింది . దుబాయ్ వేదికగా ఆదివారం జరిగిన చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, రేడియో జాకీ మహ్‌వశ్ తో కలిసి చాహల్ వీక్షించిన విషయం తెలిసిందే. ఇది జరిగిన రెండు రోజుల తర్వాత చాహల్‌తో ఉన్న ఫొటోలను ధనశ్రీ రీస్టోర్ చేయడం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. దంత వైద్యురాలైన ధనశ్రీ 2020 డిసెంబర్ 22న పెండ్లి చేసుకున్నారు. కొరియోగ్రాఫర్‌గా, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకుంది ధనశ్రీ. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ ఇన్‌స్టాలో రీల్స్ చేస్తూ ఫ్యాన్స్‌ను అలరిస్తూనే ఉన్నారు. అయితే, ఇటీవలే ధనశ్రీ తన పేరు నుంచి 'చాహల్' నేమ్‌ను తీసేయడంతో పాటు ఫొటోలను కూడా సోషల్ మీడియా నుంచి తొలగించింది. దీంతో ఈ జంట విడాకులు తీసుకోబోతోందంటూ పుకార్లు వ్యాపించాయి. ఆ తర్వాత చాహల్ సైతం 'న్యూ లైఫ్ లోడెడ్' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో రాసుకొచ్చాడు. దీంతో వీరు విడాకులు తీసుకోవడం ఖాయం అని ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే వీరు తమ సోషల్ మీడియా ఖాతాలో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడంతో ఆ వార్తలకు మరింత ఆజ్యంపోసినట్లైంది. ఈ క్రమంలోనే తాజాగా వీరిద్దరికీ విడాకులు మంజూరైనట్లు వార్తలు గుప్పుమన్నాయి. ధనశ్రీ-చాహల్ జంట ఇటీవలే కోర్టుకు హాజరైనట్లు జాతీయ మీడియా పేర్కొంది. తొలుత ఈ ఇద్దరికి 45నిమిషాల పాటు కౌన్సిలింగ్ ఇచ్చిన జడ్జీ విడిపోవడానికి గల కారణాలు తెలుసుకున్నట్లు నివేదించింది. పరస్పర అంగీకారంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుపడంతో జడ్జీ విడాకులకు ఆమోదం తెలిపినట్లు తెలిసింది. ఇక ఇదే సమయంలో చాహల్, ధనశ్రీ తమ సోషల్‌మీడియా అకౌంట్లలో తమదైన శైలిలో పోస్టులు పెట్టడం కూడా ఈ వార్తలకు ఆజ్యం పోసినట్లైంది. ఇదిలా ఉండగా.. విడాకుల రూమర్స్ వేళ చాహల్ ఓ అమ్మాయితో కనిపించడం చర్చకు దారితీసింది. దుబాయ్ వేదికగా ఆదివారం జరిగిన చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, రేడియో జాకీ మహ్‌వశ్ (ఖీఏ ఓజీష్ట్రలజీబష్త్ర)తో కలిసి చాహల్ వీక్షించారు. స్టేడియంలో ఇద్దరూ ఉన్న ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో ధనశ్రీవర్మ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. 'మహిళలను నిందించడం ఎప్పుడూ ఫ్యాషనే' అంటూ ఆమె రాసుకొచ్చింది. ఈ పోస్టుకు నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. విడాకుల వార్తల విషయంలో తనపై వస్తున్న ట్రోల్స్‌కు ఆమె ఇలా స్పందించిందంటూ కామెంట్స్ చేస్తున్నారు.



## ఐపీఎల్-2025 ప్రారంభానికి ముందే లక్నో సూపర్ జెయింట్స్‌కు షాక్..!




ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందే లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ టోర్నీలో పలు మ్యాచులకు దూరమయ్యే అవకాశం ఉన్నది. మయాంక్ ఇంకా గాయం నుంచి ఇంకా పూర్తిగా కోలుకోలేదు. గత సంవత్సరం బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 అంతర్జాతీయ అరంగేట్రం తర్వాత వెన్నునొప్పి బారినపడ్డాడు. బెంగళూరులోని భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (ఃఅఅఎ) సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పునరావాసంలో ఉన్నాడు. ఇటీవలే బౌలింగ్ సాధన ప్రారంభించాడు. మయాంక్ ఎప్పుడు మళ్లీ మైదానంలో అడుగుపెడుతాడన్నదాంట్లో క్లారిటీ లేదు. కానీ, ఓ నివేదిక ప్రకారం.. ఫిట్‌నెస్ మార్గదర్శకాలను పాటించగలిగితే ఐపీఎల్-2025 రెండో దశ వరకు లక్నో సూపర్ జెయింట్స్ తరఫున బరిలోకి దిగేందుకు ఛాన్స్ ఉంది. మయాంక్ గత కొద్ది నెలలుగా గాయాలతో ఇబ్బందిపడుతున్నాడు. గత ఐపీఎల్ సీజన్‌లో 155 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసి మయాంక్ వార్తల్లో నిలిచాడు. గాయం కారణంగా 2023 సీజన్ నుంచి తప్పుకున్నాడు. కానీ, గత సీజన్లో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో మూడు వికెట్లు తీశాడు. ఆ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన తదుపరి మ్యాచ్‌లో కూడా మూడు వికెట్లు పడగొట్టాడు. దాని కారణంగా వరుసగా రెండు మ్యాచుల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అయితే, సైడ్ స్ట్రెయిన్ కారణంగా ఆడలేకపోయినందున కేవలం నాలుగు మ్యాచులకు దూరం కాగా.. గత సీజన్‌లో ఎక్కువ సమయం ఆటకు దూరమయ్యాడు. లక్నో ఫ్రాంచైజీ అతనిపై నమ్మకంతో ఉన్నది. మెగా వేలానికి ముందు రూ.11కోట్లకు మయాంక్‌ను రిటైన్ చేసుకుంది. లక్నో సూపర్‌జెయింట్స్ క్రికెట్ డైరెక్టర్‌గా నియమితులైన జహీర్ ఖాన్, మయాంక్ పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తాడని విశ్వాసం వ్యక్తం చేశాడు. 150శాతం ఫిట్‌గా ఉండాలని తాము కోరుకుంటున్నామని.. అతన్ని అందుబాటులోకి ఉంచేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపింది. లక్నో సూపర్ జెయింట్స్ ఈ ఐపీఎల్ పీజన్‌ను మార్చి 24న విశాఖపట్నంలో తొలి మ్యాచ్ ఆడుతుంది. వైఎస్సార్ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో మ్యాచ్ ఆడుతుంది. ఈ సారి లక్నో కొత్త కెప్టెన్‌తో బరిలోకి దిగుతుంది. రిషబ్ పంత్ కెప్టెన్‌గా నియమించిన విషయం తెలిసిందే. జెడ్డాలో జరిగిన వేలంలో అతన్ని భారీ ధరకు వేలంలో దక్కించుకున్నది.

## ఆసీస్, ఇంగ్లండ్ మధ్య క్రికెట్ బంధానికి 150 ఏళ్లు.. ఎంసీజీలో డే అండ్ నైట్ టెస్టు మ్యాచ్



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ మధ్య క్రికెట్(ంవబబి అతీతిఇ-నెవబి) బంధానికి 150 ఏళ్లు నిండింది. ఈ నేపథ్యంలో ఆ రెండు జట్లు డే అండ్ నైట్ టెస్టు మ్యాచ్‌లో తలపడనున్నాయి. 2027 మార్చి 11 నుంచి 15వ తేదీ వరకు ఆ మ్యాచ్ మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనున్నది. సుమారు లక్ష మంది ప్రేక్షకులు ఆ మ్యాచ్‌ను వీక్షిస్తారు. ఈ రెండు జట్లు మొట్టమొదటిసారి 1877లో ఎంసీజీ వేదికగా తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 45 రన్స్‌తో విజయం సాధించింది. అయితే అదే వేదికపై రెండో టెస్టును ఇంగ్లండ్ గెలుచుకున్నది. దీంతో ఆ సిరీస్ 1-1తో సమం అయ్యింది. రెండు జట్ల మధ్య వందో టెస్టును కూడా ఎంసీజీలోనే నిర్వహించారు. 1977లో ఆ రెండు జట్లు తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 45 రన్స్ తేడాతో విజయం సాధించింది. 150వ వార్షిక టెస్టును ఎంసీజీలో గొప్ప నిర్వహిస్తామని, లైట్ల వెలుతురులో టెస్ట్ ఆడడం అద్భుతంగా ఉంటుందని, ఆధునిక టెస్టు క్రికెట్ రూపాంతరం చెందుతుందని క్రికెట్ ఆస్ట్రేలియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ టాడ్ గ్రీన్‌బర్గ్ తెలిపారు. 150వ టెస్టు జీవితకాల స్మృతులను మిగుల్చుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. స్ట్రేలియా ఇప్పటి వరకు 13 డే అండ్ నైట్ టెస్టులు మ్యాచ్‌లు ఆడగా, దాంట్లో 12 మ్యాచుల్లో ఆ జట్టు విజయం సాధించింది.

## త్వరలోనే ఐపీఎల్.. ఇంకా కెప్టెన్‌ను ప్రకటించని ఢిల్లీ క్యాపిటల్స్.. రేసులో ఆ ఇద్దరు..!

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముగిసింది. టైటిల్ గెలిచి తర్వాత భారత జట్టు ఆటగాళ్లు స్వదేశానికి తిరిగి వచ్చారు. ప్రస్తుతం అందరి దృష్టిలో మార్చి 22 నుంచి మొదలయ్యే ఐపీఎల్-2025 సీజన్‌పై ఉన్నది. చాంపియన్స్ ట్రోఫీలో అందరూ భారత జట్టు ప్లేయర్స్ కలిసికట్టుగా ఆడగా.. వారంతా విడిపోయి వారివారి జట్ల తరఫున బరిలోకి దిగనున్నారు. గత సీజన్‌తో పోలిస్తే ఈ సారి చాలాజట్లు కొత్తగా కనిపించనున్నాయి. కొన్ని జట్లు కొత్త కెప్టెన్లు వచ్చారు. కానీ, ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రం ఇప్పటి వరకు తమ జట్టు కెప్టెన్ ఎవరు? అన్నది ప్రకటించలేదు. గత సీజన్ వరకు రిషబ్ పంత్ ఢిల్లీ జట్టుకు కెప్టెన్‌గా పని చేశాడు. ప్రస్తుతం లక్నో సూపర్ జెయింట్స్ అతని వేలంలో దక్కించుకుంది. భారత జట్టులో కీలక సభ్యులైన ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, వికెట్ కీపర్.. బ్యాట్స్‌మెన్ కేఎల్ రాహుల్ ఢిల్లీ కెప్టెన్సీ రేసులో ఉన్నారు. రాహుల్ గత సీజన్ వరకు లక్నో సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్‌గా పని చేశాడు. ఈ సారి ఢిల్లీ తరఫున ఆడనున్నాయి. త్వరలోనే ఐపీఎల్ 18వ సీజన్ మొదలు కానున్నది. ఈ క్రమంలో త్వరలోనే ఢిల్లీ ఫ్రాంచైజీ కెప్టెన్‌ని ప్రకటించే అవకాశం ఉందని బావిస్తున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తొలి రెండు మ్యాచుల కోసం విశాఖపట్నం వెళ్లే ముందు.. ఢిల్లీలోనే శిక్షణ కమ్ ప్రాక్టీస్ శిబిరాన్ని నిర్వహిస్తుంది. అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, కుల్దీప్ యాదవ్, దక్షిణాఫ్రికా ఆటగాడు ట్రిస్టాన్ స్టబ్స్, ఆస్ట్రేలియన్ ప్లేయర్ జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్, మిచెల్ స్టార్క్ మార్చి 17-18 తేదీల్లో విశాఖపట్నంలో జట్టుతో చేరుతారు. రాహుల్ భార్య అతియాశెట్టి త్వరలోనే ఓ బిడ్డకు జన్మనివ్వనుంది. ఈ క్రమంలో ఐపీఎల్ ప్రారంభ సమయంలోనే రాహుల్ కుటుంబంలోకి కొత్త సభ్యుడు చేరనున్న క్రమంలో.. ఐపీఎల్‌లో కొటి, రెండు మ్యాచులకు దూరమయ్యే అవకాశం కనిపిస్తుంది. ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రేసులో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ ముందున్నాడు. రాహుల్ కంటే అతనికే ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి. అక్షర్ 150 ఐపీఎల్ మ్యాచులు ఆడాడు. దాదాపు 131 స్ట్రయిక్ రేట్‌తో 1,653 పరుగులు చేశాడు. 7.28 ఎకానమీ రేట్‌తో 123 వికెట్లు పడగొట్టాడు. అయితే, రాహుల్ గత కొన్ని సంవత్సరాలుగా ఐపీఎల్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. గతంలోనూ పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్‌కు నాయకత్వం వహించిన అనుభవం ఉన్నది. రాహుల్ కెప్టెన్సీలో లక్నో జట్టు రెండుసార్లు ప్లేఆఫ్స్‌కు చేరుకుంది.

# బియ్యాన్ని నానబెట్టి వండుతున్నారా?



బియ్యం మన రోజువారీ ఆహారంలో ప్రధాన భాగం. బియ్యాన్ని నానబెట్టి వండడం అనేది ఆరోగ్యకరమైన అలవాటు. ఇది శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. బియ్యాన్ని నానబెట్టడం వల్ల పోషకాలు మెరుగుపడటమే కాకుండా, వంట సమయంలో సమయాన్ని కూడా తగ్గించవచ్చు. ఈ విధానం పురాతన కాలం నుండి అనుసరిస్తున్నారు. ఇక్కడ, బియ్యాన్ని నానబెట్టి వండడం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలను చూద్దాం. 1. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: బియ్యంలో కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు ఉంటాయి, వీటిని శరీరం జీర్ణం చేసుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. బియ్యాన్ని నానబెట్టినప్పుడు, ఈ కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు సాధారణ చక్కెరలుగా విచ్ఛిన్నమవుతాయి. దీనివల్ల జీర్ణక్రియ సులభతరం అవుతుంది. ముఖ్యంగా మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. 2018లో 'జర్నల్ ఆఫ్ ఫుడ్ ఇంజనీరింగ్'లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, బియ్యాన్ని నానబెట్టి వండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుందని, మలబద్ధకం సమస్యలు తగ్గుతాయని కనుగొన్నారు. ంశ్రీబనీ ఖీవజీట "మినప గారెలు, కొచ్చరి చట్నీ కలిపి తింటున్నారా? " 2. పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది: బియ్యంలో ఫైటిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కొన్ని ఖనిజాలను, ముఖ్యంగా ఇనుము, జింక్ మరియు కాల్షియంను శరీరం గ్రహించడాన్ని నిరోధిస్తుంది. బియ్యాన్ని నానబెట్టడం వల్ల ఫైటిక్ యాసిడ్ స్థాయిలు తగ్గుతాయి, తద్వారా శరీరం ఈ పోషకాలను మరింత సమర్థవంతంగా గ్రహించగలుగుతుంది. "చికెన్, మటన్ లివర్ తింటున్నారా? అందులో ఏముందో తెలుసా?" 3. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: బియ్యాన్ని నానబెట్టి వండటం వల్ల గ్లైసెమిక్ ఇండెక్స్ (ఉఎ) తగ్గుతుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను ఎంత త్వరగా పెంచుతాయో కొలిచే ఒక కొలమానం. తక్కువ ఉఎ కలిగిన ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారు నానబెట్టిన బియ్యాన్ని తీసుకోవడం మంచిది. 4. వంట సమయాన్ని తగ్గిస్తుంది: "బరువు తగ్గి స్లిమ్ గా కనిపించాలా? సూపర్ డ్రింక్.. వందశాతం రిజల్ట్!" బియ్యాన్ని నానబెట్టడం వల్ల అవి నీటిని గ్రహిస్తాయి, దీనివల్ల అవి త్వరగా ఉడుకుతాయి. ఇది సమయాన్ని మరియు శక్తిని ఆదా చేస్తుంది. ముఖ్యంగా బిజీగా ఉండే వారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. 5. అక్రిలమైడ్ స్థాయిలను తగ్గిస్తుంది: అక్రిలమైడ్ అనేది అధిక ఉష్ణోగ్రతల వద్ద కొన్ని ఆహారాలలో ఏర్పడే ఒక రసాయనం. కొన్ని అధ్యయనాల ప్రకారం ఇది ఆరోగ్యానికి హానికరం. బియ్యాన్ని నానబెట్టడం వల్ల అక్రిలమైడ్ స్థాయిలు తగ్గుతాయని కనుగొన్నారు. 6. అన్నం రుచిని మెరుగుపరుస్తుంది: ంటలవతీబితిబవఎవనిబి నానబెట్టిన బియ్యం వండిన తర్వాత మరింత మృదువుగా మరియు తేలికగా ఉంటాయి. ఇది అన్నం రుచిని కూడా మెరుగుపరుస్తుంది. బియ్యాన్ని ఎలా నానబెట్టాలి: బియ్యాన్ని శుభ్రంగా కడగాలి. తగినంత నీటిలో బియ్యాన్ని వేసి కనీసం 30 నిమిషాలు నానబెట్టాలి. సాధారణంగా, బియ్యాన్ని 30 నిమిషాల నుండి 2 గంటల వరకు నానబెట్టవచ్చు. కొన్ని రకాల బియ్యానికి ఎక్కువ సమయం పట్టవచ్చు. నానబెట్టిన నీటిని వంపేసి, బియ్యాన్ని సాధారణంగా వండాలి. అయితే బియ్యాన్ని ఎక్కువసేపు నానబెడితే అందులోని కొన్ని పోషకాలు నీటిలో కరిగిపోయే అవకాశం ఉంది. కాబట్టి, సరైన సమయం పాటించడం ముఖ్యం. బియ్యాన్ని నానబెట్టడం అనేది ఒక సులభమైన ప్రక్రియ, కానీ ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కాబట్టి, మీ ఆహారంలో ఈ అలవాటును చేర్చుకోవడం మంచిది.

# చికెన్, మటన్ లివర్ తింటున్నారా? అందులో ఏముందో తెలుసా?



ప్రస్తుతం జోమాటో, స్విగ్గీ లాంటివి అందుబాటులోకి వచ్చిన తర్వాత కూర్చున్న చోట నుంచే ఆహారం మనకు అందుబాటులోకి వచ్చేస్తోంది. కాలు కదిపే పనికూడా లేదు. రోజురోజుకు మాంసాహారం తినేవారి సంఖ్య పెరుగుతూ వస్తోంది. శాఖాహారం అంటే చిన్నచూపుగా చూస్తున్నారు. స్నేహితులతో కలిసి పార్టీ చేసుకోవాలన్నా, చివరకు ఇంట్లో శుభకార్యం ఉన్నా మాంసాహారమే పెడుతున్నారు. కొంతవరకే బాగుంటుంది మాంసాహారం తినడం. ఎక్కువగా తిన్నా అనారోగ్యమే కలుగుతుంది. చికెన్ అయినా, మటన్ అయినా అందరూ లివర్ తింటుంటారు. దానివల్ల ఉపయోగాలు తెలుసుకుందాం. అత్యంత ధనిక ఆహారం మటన్ లివర్ ఐరన్‌కు అత్యంత ధనిక ఆహారం. రక్తహీనతను నివారించడానికి, శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను సరఫరా చేయడానికి ఎంతో అవసరం. విటమిన్ బి12 రోగ నిరోధక శక్తిని పెంచడంలో, నరాల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మటన్ లివర్ లో ఇది ఉంది. విటమిన్ ఎ కళ్ళ ఆరోగ్యానికి, చర్మం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మటన్ లివర్‌లో విటమిన్ ఎతో పాటు, ఇతర కొవ్వు కరిగే విటమిన్లు కూడా పుష్కలంగా ఉంటాయి. మటన్ లివర్ జింక్, కాపర్ వంటి ముఖ్యమైన ఖనిజాలకు నిలయం. ఈ ఖనిజాలు ఎంజైమ్‌ల పనితీరును మెరుగుపరచడంలో, శరీరంలోని వివిధ రసాయన ప్రక్రియలను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. "మినప గారెలు, కొచ్చరి చట్నీ కలిపి తింటున్నారా? " ఐరన్ అధికంగా ఉంటుంది ఐరన్ అధికంగా ఉండటం వల్ల, రక్తహీనతతో బాధపడే వారికి మటన్ లివర్ అద్భుతమైన ఆహారం. ఇందులో ఉండే విటమిన్ బి12 రోగ నిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడుతుంది. చర్మాన్ని మెరుగుపరుస్తుంది. మటన్ లివర్‌లోని ప్రోటీన్ కండరాల పెరుగుదలకు, మరమ్మతుకు ఎంతో అవసరం. శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. మటన్ లివర్‌లో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు తక్కువ మొత్తంలో తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకుని తినాలి. గర్భవతులు మరియు పాలిచ్చే తల్లులు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. మటన్ లివర్ ఎంత పోషకాల గని అయినా మితంగా తినడమే మంచిదని వైద్యులు, పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

# ఈ మద్యంతో చిల్ అవ్వండి.. వెచ్చని తోడు దొరుకుంది..!

శీతాకాలంలో చలి వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గిపోతుంది, ఇది కొంతమంది కోసం అసౌకర్యంగా అనిపిస్తుంది. చలిని తగ్గించడానికి, మనం మన ఆహారపు అలవాట్లను మార్చడమే కాకుండా, వేడి అనుభూతిని కలిగించే పానీయాలు తీసుకోవడం అనేకమందికి సహాయపడుతుంది. వేడి వేడి ఆహారం తీసుకుంటుంటారు. అంతే కాకుండా సూప్స్ తాగుతారు. అయితే భారతదేశంలో శీతాకాలంలో కొన్ని ప్రత్యేకమైన మద్యం రకాల ప్రాచుర్యం పొందాయి. ఇవి చలి తగ్గించి శరీర ఉష్ణోగ్రత పెంచే లక్షణాలు కలిగిఉంటాయి. కానీ అధికంగా మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తించుకొండి.. భారతదేశంలో చలికాలంలో అత్యంత ప్రజాదరణ పొందిన పానీయాలలో ఓల్డ్ మాంక్ ఒకటి. ఇది ముదురు రంగులో ఉండే రమ్, దీనిని చాలా మంది నేరుగా లేదా కొద్దిగా వేడి నీటితో కలుపుకొని తాగుతారు. ఇది శరీరానికి వెచ్చదనాన్ని ఇవ్వడమే కాకుండా, చలికి సంబంధించిన జలుబు, దగ్గు నుండి ఉపశమనం కలిగిస్తుంది అని నమ్ముతారు. దీని సువాసన, తక్కువ ధర కారణంగా ఇది చాలా మందికి ఇష్టమైన పానీయంగా మారింది.మహిళలు బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో కలిగే మార్పులు ఇవే.!2. బ్రాందీబ్రాందీ కూడా చలికాలంలో వెచ్చగా ఉండటానికి ఒక మంచి ఎంపిక. ఇది వైన్ నుండి స్వేదనం చేయబడిన ఒక రకమైన మద్యం. దీనిని సాధారణంగా స్నిఫ్టర్ గ్లాసులో వేడి చేసి తాగుతారు. బ్రాందీ శరీరాన్ని వెచ్చగా ఉంచడమే కాకుండా, జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది.3. విస్కీ విస్కీ ప్రపంచవ్యాప్తంగా చలికాలంలో తాగే ఒక ప్రసిద్ధ పానీయం. భారతదేశంలో కూడా ఇది చాలా ప్రాచుర్యం పొందింది. సింగిల్ మాల్ట్, బ్లాండెడ్ విస్కీ వంటి అనేక రకాల విస్కీలు అందుబాటులో ఉన్నాయి. వీటిని నేరుగా లేదా సోడా, నీటితో కలుపుకొని తాగుతారు. చలిని తట్టుకోవడానికి విస్కీ ఒక ఉత్తమమైన ఎంపిక.4. వైన్ రెడ్ వైన్ చలికాలంలో తాగడానికి ఒక అద్భుతమైన పానీయం. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. రెడ్ వైన్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మంచివి.మైగ్రేన్ తలనొప్పితో ఇబ్బంది పడుతున్నారా? ఇలా ట్రై చేస్తే చాలు!5. ఫెన్నీ ఫెన్నీ గోవాలో తయారయ్యే ఒక ప్రత్యేకమైన మద్యం. ఇది జీడిపప్పు లేదా కొబ్బరి నుండి తయారు చేస్తారు. చలికాలంలో గోవాను సందర్శించేవారికి ఇది ఒక తప్పనిసరిగా తాగవలసిన పానీయం.6. హాట్ టాడీ హాట్ టాడీ అనేది విస్కీ, తేనె, నిమ్మరసం, వేడి నీటితో తయారు చేసిన ఒక సాంప్రదాయ పానీయం. ఇది చలికి సంబంధించిన లక్షణాల నుండి ఉపశమనం పొందడానికి ఒక అద్భుతమైన మార్గం.మసాలా వైన్ అనేది సుగంధ ద్రవ్యాలు, పండ్లతో వేడి చేసిన రెడ్ వైన్. ఇది యూరోప్‌లో చలికాలంలో చాలా ప్రసిద్ధి చెందిన పానీయం. భారతదేశంలో కూడా దీని ప్రాచుర్యం పెరుగుతోంది.ఉల్లికాడలను ఆహారంతో కలిపి తీసుకుంటున్నారా?"ఉల్లికాడలను ఆహారంతో కలిపి తీసుకుంటున్నారా?"ముఖ్య గమనిక:మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం. మితంగా మద్యం సేవించండి. గర్భిణీ స్త్రీలు మరియు కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మద్యం సేవించకూడదు. డ్రైవింగ్ చేసే ముందు మద్యం సేవించకూడదు.











# బ్రేక్ ఫాస్ట్ లో పూరీ, వడ, గారెలు.. ఇలా ఆయిల్ ఫుడ్స్ తింటున్నారా? డేంజర్!

చాలామంది ఉదయం పూట రకరకాల అల్పాహారాలను తీసుకుంటూ ఉంటారు. అయితే ఉదయం అల్పాహారం తీసుకునేవారు ఆరోగ్యకరమైన అల్పాహారాన్ని తీసుకోవడం మంచిది. మన శరీరానికి కావలసిన పోషకాలను ఇచ్చేది. మన శరీర బరువు పెరగకుండా మనకు ఆరోగ్యాన్ని ఇచ్చేది అయిన ఆహారాన్ని మాత్రమే అల్పాహారంగా తీసుకోవాలి. ఉదయం అల్పాహారంలో ఇవి తినొద్దు మనం తీసుకునే బ్రేక్ ఫాస్ట్ లో ప్రోటీన్లు, విటమిన్లు, పీచు పదార్థాలు, క్యాల్షియం తదితర అన్ని పోషకాలు ఉండేలా చూసుకోవాలి. అయితే ఈ విషయంలో చాలామంది శ్రద్ధ పెట్టడం లేదు. ఏది పడితే అది తింటూ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. ఉదయం అల్పాహారంలో ఏది పడితే అది తినడం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరీ ముఖ్యంగా బయట నుంచి తీసుకువచ్చిన అల్పాహారాన్ని తినడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. "ఆర్థిక సంస్కర్త మన్మోహన్ ఆస్తులు, అప్పుల లెక్కలు..!!" ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో ఆయిల్ ఫుడ్ తింటే డేంజర్ చాలామంది తమ బ్రేక్ ఫాస్ట్ లో ఆయిల్ ఫుడ్స్ ను ఎక్కువగా తీసుకుంటారు. పూరి, వడ, బోండా ఇలా ఎక్కువ నూనెలో తయారు చేసిన వాటిని అల్పాహారంగా తింటూ ఉంటారు. ఉదయం పూట ఆయిల్ ఫుడ్స్ ని ఎక్కువగా తినడం వల్ల మన శరీర మెటబాలిజం తగ్గిపోతుంది. అంతేకాదు అది మన శరీరం పైన చాలా దారుణంగా పనిచేస్తుంది. బయట ఆయిల్ ఫుడ్స్ తినొద్దు .. రీజన్ ఇదే ఆయిల్ ఫుడ్స్ ఎక్కువగా తినేవారిలో శరీరం పనితీరు మందగిస్తుంది. బద్ధకంగా అనిపిస్తుంది. శరీరం హెవీగా అనిపించడం మాత్రమే కాకుండా ఏ పని చేయాలన్నా ఇబ్బందిగా అనిపిస్తుంది. ఇక ఆయిల్ ఫుడ్స్ తినేవాళ్లు బయట ఫుడ్స్ తినడం మరింత డేంజర్. ఎందుకంటే బయట పూరి, బోండా, వడ తయారు చేసే ఆయిల్ ఒకసారి వాడిన తర్వాత పదే పదే ఉపయోగిస్తారు. అనేక జబ్బులు వచ్చే ఛాన్స్ అటువంటి నూనెలతో చేసిన ఫుడ్స్ ఎక్కువగా తినడం వల్ల హార్ట్ ఎటాక్స్, ఫ్యాటీ లివర్ సమస్య, షుగర్, క్యాన్సర్ వంటి అనేక జబ్బులు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆయిల్ ఫుడ్స్ బయట తినడం అస్సలు మంచిది కాదు. ఇక బ్రేక్ ఫాస్ట్ లో తినడం ఏమాత్రం సూచించదగింది కాదు. "మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు ప్లేస్, టైమ్ ఫిక్స్-కేంద్ర హోంశాఖ ప్రకటన..! " బ్రేక్ ఫాస్ట్ లో ఈ ఫుడ్స్ తో జాగ్రత్త అప్పుడప్పుడు పూరి, బోండా, వడా లాంటివి తినవచ్చు, కానీ వాటిని ఇంట్లోనే ఫ్రెష్ ఆయిల్ తో తయారు చేసుకుని తింటే మంచిది. అలా కాకుండా బయట ఇష్టారాజ్యంగా తింటే మాత్రం ఖచ్చితంగా ఆసుపత్రిలో చేరాల్సి వస్తుంది. కనుక బ్రేక్ ఫాస్ట్ లో ఈ ఫుడ్స్ తో జాగ్రత్త.



# క్యాలీఫ్లవర్ తో ఆరోగ్య ప్రయోజనాలు కోకొల్లలు, తెలిస్తే వదిలిపెట్టరు!

నిజ జీవితంలో మనం తినే ఆకుకూరలు, కూరగాయలు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. అలా ఆరోగ్య ప్రయోజనాలు ఇచ్చే వాటిలో క్యాలీఫ్లవర్ కూడా ఒకటి. ముఖ్యంగా ఈ శీతాకాలంలో వచ్చే క్యాలీఫ్లవర్ మన శరీరానికి కావలసిన బోలెడన్ని పోషకాలను ఇస్తుంది. మరి క్యాలీఫ్లవర్ తింటే ఎటువంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి అనేది ఇప్పుడు తెలుసుకుందాం.క్యాలీఫ్లవర్ లో ఫుల్ పోషకాలుక్యాలీఫ్లవర్ లో విటమిన్ సి, విటమిన్ బీ6, విటమిన్ కే, ఫోలేట్, పొటాషియం, మాంగనీస్, ఫాస్ఫరస్, ఫైబర్ తో పాటు మన శరీరానికి ఉపయోగపడే ఎన్నో పోషకాలు ఉంటాయి. క్యాలీఫ్లవర్ ను ప్రతిరోజు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. క్యాలీఫ్లవర్ లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇవి మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి.ఈ మద్యంతో చిల్ అవ్వండి.. వెచ్చని తోడు దొరుకుంది..!క్యాలీఫ్లవర్ తో బీపీకి చెక్క్యాలీఫ్లవర్ లో ఉండే ఆరోగ్యకరమైన మూలకాలు రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. ఫలితంగా మన గుండె ఆరోగ్యానికి కూడా మంచి జరుగుతుంది. బీపీ కంట్రోల్ లోకి వస్తుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గడం వల్ల బరువు కూడా అదుపులోకి వస్తుంది. క్యాలీఫ్లవర్ మన జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది.క్యాలీఫ్లవర్ తో టాక్సిన్స్ బయటకుక్యాలీఫ్లవర్ లో ఉండే ఫైబర్ మన జీర్ణ ప్రక్రియ సాఫీగా జరగడానికి దోహదం చేస్తుంది. మన శరీరంలోని టాక్సిన్స్ సులభంగా బయటకు పంపడానికి క్యాలీఫ్లవర్ దోహదం చేస్తుంది. క్యాలీఫ్లవర్ లో ఉండే సల్ఫర్ నైట్రేట్లు, యాంటీ ఆక్సిడేట్లు, గ్లూకోసినోలేట్స్ మన శరీరంలో అన్ని టాక్సిన్స్ ను బయటకు పంపడంలో కీలకంగా పనిచేస్తాయి. సూర్యుని నుండి వచ్చే అతినీలలోహిత కిరణాల నుండి క్యాలీఫ్లవర్ మన చర్మాన్ని రక్షిస్తుంది.




# షో స్టాపర్ సితార ఘట్టమనేని స్టన్నింగ్ లుక్


ఫ్రేమ్‌లో ఎందరు ఉన్నా సితార ఘట్టమనేని షో స్టాపర్ అనడంలో సందేహం

లేదు. మహేష్ – నమ్రత దంపతుల ఏకైక గారాలపట్టీ సితార అల్ట్రా స్టైలిష్ లుక్స్ వెబ్‌లో నిరంతరం హాట్ టాపిక్. తాజాగా నమ్రత షేర్ చేసిన ఫోటోషూట్ నుంచి ప్రిన్సెస్ సితార స్మైలీ లుక్ అభిమానుల్లోకి దూసుకెళుతోంది. నిర్మాత మహేష్ రెడ్డి కుమారుడు నితీష్ రెడ్డి – కీర్తి వివాహం అబుదాబిలో జరిగింది. ఈ పెళ్లికి పెద్ద సంఖ్యలో టాలీవుడ్ తారలు హాజరయ్యారు. నమ్రతా శిరోద్కర్ ఈ వివాహ వేడుకల నుండి ఆకర్షణీయమైన ఫోటోలను ఇన్ స్టాలో షేర్ చేసారు. ఈ ఫోటోగ్రాఫ్ లో సితార ఘట్టమనేని ట్రెడిషనల్ లుక్‌లో ఎంతో అందంగా కనిపించారు. ఫ్రేమ్‌లో ఎందరు ఉన్నా సితార యూనిక్ నెస్ ప్రత్యక్షంగా ఎలివేట్ అవుతోంది. ఇక ఇదే వేడుకలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ – ఉపాసన జంట ప్రత్యేక ఫోటో ఆన్‌లైన్‌లో అందరి దృష్టిని ఆకర్షించింది. ఉపాసన స్టైలిష్ లేత గోధుమరంగు ఎంబ్రాయిడరీ దుస్తుల్లో కనిపించగా, రామ్ చరణ్ క్లాసిక్ సూట్‌లో స్మార్ట్ గా కనిపించారు. ఇదే వేడుకకు జూనియర్ ఎన్టీఆర్ – లక్ష్మీ ప్రణతి దంపతులు కూడా హాజరయ్యారు. ఈవెంట్‌లో మహేష్ బాబు కుమార్తె సితార నేవీ బ్లూ షరారా దుస్తుల్లో అందంగా కనిపించగా, నమ్రత ఎరుపు రంగు డిజైనర్ దుస్తుల్లో ట్రెడిషనల్ గా కనిపించారు. ఈ ఫోటోలకు నమ్రత అందమైన క్యాప్షన్ ని జోడించారు. చివరి రాత్రి.. అంతిమంగా నితీష్‌రెడ్డి– కీర్తి జంటకు జీవితాంతం ప్రేమ, ఆనందం కలగాలని కోరుకుంటున్నాను! అని తెలిపారు. అంతకుముందు నమ్రతా ప్రీ–వెడ్డింగ్ వేడుకల నుండి ఫోటోలను షేర్ చేసారు. ఇందులో చరణ్– ఉపాసన దంపతులు సహా ఇతర ప్రముఖులు ఉన్నారు. సంగీతం, నృత్యంతో ఘనమైన వేడుకలో స్టార్ సెలబ్రిటీలు సందడి చేసారు. ప్రస్తుతం ఈ పెళ్లి వేడుక నుంచి త్రోబ్యాక్ ఫోటోలు ఇంటర్నెట్ లోకి విడుదలవుతున్నాయి. వాటిని అభిమానులు వైరల్ గా షేర్ చేస్తున్నారు.



# ప్రభాస్ 'బక' – ప్రశాంత్ వర్మ ప్లాన్ ఏంటీ?


ప్రభాస్ ప్రతి ప్రాజెక్ట్‌ను ఓ కొత్త లెవెల్ కు తీసుకెళ్లే హీరో. ఆయన కొత్త సినిమాల ప్రకటనలు ఎప్పుడూ అంచనాలను పెంచేస్తాయి. ఇప్పుడు దర్శకుడు ప్రశాంత్ వర్మతో కలిసి ఒక కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కనున్న ఈ భారీ చిత్రానికి 'బక' అనే టైటిల్ పరిశీలనలో ఉందట. మహాభారతంలోని బకాసురుడి కథ ఆధారంగా రూపొందనున్న ఈ ప్రాజెక్ట్, మరోసారి ప్రభాస్ క్రేజ్‌ను పెంచేలా ఉండబోతుందని తెలుస్తోంది. ప్రశాంత్ వర్మ తన 'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. అంతేకాదు, 'హనుమాన్' కథను మరో దశకి తీసుకెళ్లేందుకు 'జై హనుమాన్' చిత్రాన్ని కూడా ప్రకటించాడు. ఈ యూనివర్స్‌లో భాగంగా ప్రభాస్‌తో ఓ సినిమాను ప్లాన్ చేస్తున్నారని, అందుకు 'బక' అనే టైటిల్ ఫిక్స్ చేశారని టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటివరకు వచ్చిన పౌరాణిక, మైథలాజికల్ సినిమాల నుంచి ఈ సినిమా పూర్తిగా విభిన్నంగా ఉండబోతుందట. ప్రభాస్ వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నా, ఈ కొత్త ప్రాజెక్ట్ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసికున్నాడు అనే విషయంలో ఇంకా క్లారిటీ రాలేదు. ప్రత్యేక ఆసక్తి చూపిస్తున్నాడని రకరకాల గాసిప్స్ పుట్టుకొస్తున్నాయి. ప్రస్తుతం 'కల్కి 2898 ఎఆ', 'సలార్ 2', 'రాజా సాబ్' లాంటి భారీ సినిమాల్లో నటిస్తూనే, ప్రశాంత్ వర్మ సినిమాను అంగీకరించడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రం పూర్తి స్థాయి విజువల్ ఎఫెక్ట్స్ గా ఉండబోతుందని, ప్రభాస్ మరోసారి అద్భుతమైన పాత్రలో కనిపించబోతున్నాడని టాక్. మహాభారతంలో బకాసురుడు అనే రాక్షసుడి కథ అందరికీ తెలిసినదే.



గ్రామస్తుల నుంచి బలిగా మనుషులను తీసుకునే బకాసురుడి ప్రస్థానం, ఆఖరికి భీముడి చేతిలో అతను ఎలా ఓడిపోయాడన్నదే ప్రధాన కథ. అయితే, ప్రశాంత్ వర్మ ఈ కథను మరో లెవెల్‌కి తీసుకెళ్లి, మోడరన్ స్టైల్‌లో మలచబోతున్నాడని సమాచారం. ఈ ప్రాజెక్ట్ కూడా ఆయన క్రియేట్ చేస్తున్న మైథలాజికల్ యూనివర్స్‌లో భాగమై ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు 'బక' గురించి అధికారికంగా ఏ సమాచారం రాలేదు. కానీ టాలీవుడ్ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్ పైన బిగ్ బజ్ నడుస్తోంది. 'హనుమాన్' తర్వాత ప్రశాంత్ వర్మ మైథలాజికల్ ఫ్రాంచైజీని విస్తరించాలనే ఆలోచనలో ఉన్నాడని, అందులో భాగంగా ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంటోందని టాక్. మరి, 'బక' అఫీషియల్‌గా ఎప్పుడెప్పుడు అనౌన్స్ అవుతుందో చూడాలి.

# గోపీచంద్ 33.. 7వ శతాబ్దానికి వెళ్ళనున్న మాస్ హీరో!

టాలీవుడ్ మాస్ హీరో గోపీచంద్ తన కొత్త చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించాడు. వరుసగా మాస్, యాక్షన్ చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన ఆయన ఈసారి సరికొత్త జోనర్‌లో అడుగుపెట్టనున్నాడు. టెక్నికల్‌గా అద్భుతమైన కథలను ఎంచుకునే దర్శకుడు సంకల్ప్ రెడ్డితో కలిసి ఓ భారీ పీరియాడికల్ డ్రామా చేయబోతున్నాడు. శ్రీనివాసా చిట్టూరి నిర్మాణంలో రూపొందుతున్న ఈ సినిమా లాంచ్ వేడుక గ్రాండ్‌గా జరిగింది. గోపీచంద్ 33వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం 7వ శతాబ్దానికి చెందిన ఓ ఆసక్తికరమైన చారిత్రక సంఘటన ఆధారంగా ఉంటుందని తెలుస్తోంది. దర్శకుడు సంకల్ప్ రెడ్డి ఇప్పటికే 'ఘాజీ', 1' వంటి సినిమాలతో తన సాంకేతిక నైపుణ్యాన్ని నిరూపించుకున్నాడు. ఇప్పుడీ ప్రాజెక్ట్‌ను కూడా విభిన్నమైన కథ, గ్రాండ్ విజువల్స్‌తో తెరకెక్కించేందుకు రెడీ అవుతున్నాడు. గోపీచంద్ కెరీర్‌లో ఇదొక కొత్త ప్రయోగమని, ఇప్పటి వరకు ఆయన చేయని విభిన్నమైన పాత్రలో కనిపించనున్నాడని మేకర్స్ తెలిపారు. సినిమా లాంచ్ సందర్భంగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ అంచనాలను రెట్టింపు చేసింది. మాస్ హీరో గోపీచంద్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారని, ఈసారి గెటప్ కూడా పూర్తిగా డిఫరెంట్‌గా ఉండబోతుందని తెలుస్తోంది. పీరియాడికల్ నేపథ్యంలో టెక్నికల్‌గా అత్యున్నత ప్రమాణాలతో రూపొందించే ఈ సినిమాకు ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారని చిత్ర బృందం తెలిపింది. టాలీవుడ్‌లో ఇటీవలి కాలంలో చారిత్రక నేపథ్యంలో తెరకెక్కిన సినిమాలు మంచి విజయాలు సాధించాయి. 'సైరా', 'రుద్రంగి', 'హనుమాన్' లాంటి చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇప్పుడు గోపీచ్ంద్ కూడా అలాంటి ఓ భారీ పాన్ –ఇండియా ప్రాజెక్ట్‌లో భాగం కా వడం విశేషం మేకర్స్ ఇప్పటికే భారీ బడ్జెట్‌ను కేటాయించారని, విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో హాలీవుడ్ స్థాయిలో పని చేయనున్నారని సమాచారం. ఈ సినిమా గురించి దర్శకుడు సంకల్ప్ రెడ్డి మాట్లా డుతూ, "ఇప్పటి వరకు సినిమా తెరపై చూడని ఓ భారతీయ చారిత్రక సంఘటనను అత్య ద్భుతంగా చూపి ంచబోతున్నాం. ప్రేక్షకులు ఖచ్చితంగా కొత్త అనుభూతిని పొందేలా కథను మలిచాం" అంటూ చెప్పుకొచ్చాడు. గోపీచంద్ మారనుందని, ఆయన పాత్ర కోసం ప్రత్యేకమైన శిక్షణ తీసుకున్నారని అంటున్నారు. ప్రస్తుతం ప్రీ–ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించుకోనుంది. గోపీచంద్ కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా తప్పకుండా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందని చిత్రబృందం ధీమాగా చెబుతోంది. మరి 7వ శతాబ్దం కథతో గోపీచంద్ యాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి.



# శ్రీకాంత్ ఓదెల కొత్త ప్రయోగం.. నిజమైన కథగా 'గులాబీ'

'దసరా' సినిమాతో తనదైన ముద్ర వేసిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరో కొత్త ప్రయోగానికి సిద్ధమయ్యాడు. ప్రస్తుతం నాని ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' సినిమాను డైరెక్ట్ చేస్తూనే, ఆయన నిర్మాతగా అడుగుపెట్టాడు. 'సమ్మక్క సారక్క క్రియేషన్స్' పేరుతో ఓ కొత్త నిర్మాణ సంస్థను స్థాపించి, టాలెంటెడ్ టీం తో కలిసి కొత్త ప్రయత్నం చేస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్‌ను ఆయనతో పాటు అనురాగ్ రెడ్డి, శరత్ చంద్రల 'చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్' కలిసి నిర్మించనున్నాయి. చిత్రానికి 'అల్ అమీనా జారియా రుక్సానా'స్ గులాబీ' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ టైటిల్‌ను అనౌన్స్ చేయడానికి ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. పోస్టర్‌లో నల్ల చీర కట్టిన ఓ యువతి సరిహద్దు ప్రాంతంలో నడుస్తూ ఉండగా, చుట్టూ ఎర్ర గులాబీలు కురుస్తున్నట్టు చూపించారు. ఈ మిస్టీరియస్ లుక్ సినిమా కథపై క్యూరియాసిటీని పెంచేలా ఉంది. ఈ ప్రేమ కథ 2009లో జరిగిన నిజమైన సంఘటనల ఆధారంగా తెరకెక్కనుంది. గోదావరిఖని ప్రాంతంలో ఒక యువతి తాను ప్రేమించిన వ్యక్తిని ఎలా ప్రేమించిందో, ఆ ప్రేమ ఎంత తీవ్రంగా ఉంది అనే కోణంలో ఈ చిత్రం తెరకెక్కించనున్నారు. ఇది యధార్థ సంఘటనల ఆధారంగా రాసిన కథ కావడంతో, సినిమా ఎమోషనల్ కనెక్ట్ చాలా బలంగా ఉంటుందని అంటున్నారు. ఈ సినిమాకు డైరెక్టర్‌గా చేతన్ బండి వ్యవహరిస్తున్నాడు. శ్రీకాంత్ ఓదెల కథను అందించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు కూడా చూసుకుంటుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు పెరిగాయి. ఇప్పటికే 'దసరా' సినిమాతో తన కథన శైలిని నిరూపించుకున్న శ్రీకాంత్, ఇప్పుడు కొత్త కథతో మరో ఆసక్తికరమైన లవ్ స్టోరీకి బాహుళ్యాన్ని ఇచ్చినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ–ప్రొడక్షన్ దశలో ఉంది. టీమ్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తోంది. త్వరలోనే ప్రధాన తారాగణం మరియు సాంకేతిక బృందం వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ ప్రేమకథలో ఎలాంటి ఎమోషనల్ లేయర్స్ ఉంటాయో, అది ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి. కొత్త కథలతో ప్రేక్షకుల్ని మెప్పించడంలో ముందుండే చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్, శ్రీకాంత్ ఓదెల నిర్మాణ భాగస్వామ్యం కావడంతో ఈ ప్రాజెక్ట్ పై భారీగా అంచనాలు ఉన్నాయి. ప్రత్యేకంగా గోదావరిఖని నేపథ్యంలో ఈ సినిమా ఉండబోతుందని, ఇందులో ప్రేమ, సంఘర్షణ, భావోద్వేగాలు ప్రధానంగా నడిపించబోతున్నాయని అంటున్నారు. మరి ఈ కథ ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో వేచి చూడాలి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**